


# సూర్య

నేటి దినపత్రిక

www.suryaa.com

కర్నూలు నంద్యాల

ఆదివారం | 08 జూన్ 2025


పేజీలు 8


# పోలవరం టు బనకచెర్ల
# మనకెంత ఉపయోగం ?

- రూ.81 వేల కోట్లతో కొత్త ప్రాజెక్టుతో మందడుగు వేస్తున్న కూటమి ప్రభుత్వం
- ప్రతి ఏటా సముద్రంలో కలుస్తున్న కృష్ణా జలాలే ఎక్కువంటున్న నిపుణులు
- రాయలసీమ కోసం కృష్ణాజలాలు ఇస్తే సరిపోతుందంటున్న ప్రతిపక్షాలు
- బహుబలి ప్రాజెక్టుకు శ్రీకారం చుడుతున్న ప్రభుత్వం

**కర్నూలు, మేజర్‌న్యూస్‌బ్యూరో :** రాయలసీమను సస్యశ్యామలం చేసేందుకు పోలవరం నుండి బనకచర్ల క్రాస్ రెగ్యులేటర్ వరకు గోదావరి జలాలను మళ్లించాలన్న లక్ష్యంతో కూటమి ప్రభుత్వం వేగంగా అడుగులు వేస్తోంది. ఇందుకోసం 81వేల కోట్ల రూపాయలు ఖర్చవుతుందని ప్రాధమికంగా అంచనా సిద్ధం చేసింది ప్రభుత్వం. రాష్ట్రంలోని కూటమి ప్రభుత్వం ఈ ప్రాజెక్టును అత్యంత ప్రతిష్టాత్మకంగా తీసుకుంటోదన్నది ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు మాటలు స్పష్టం చేస్తున్నాయి. కేంద్రంలోని ఎన్డీఏ ప్రభుత్వాన్ని ఒప్పించి ఈ ప్రాజెక్టును పట్టాలెక్కించాలన్నది రాష్ట్ర ప్రభుత్వ లక్ష్యంగా కనిపిస్తోంది. సుమారు 15 ఎత్తిపోతల పథకాలతో నల్లమల అడవుల్లో టన్నెల్స్ నిర్మించి గోదావరి నుండి 200 టిఎంసిల జలాలను రాయలసీమకు మళ్లించాలన్నది ఈ పథకం ముఖ్య ఉద్దేశ్యంగా చెబుతున్నారు. ఎన్నికల్లో ఇచ్చిన హామీల అమలులో భాగంగా నదుల అనుసంధానం పేరుతో జరుగుతున్న ఈ ప్రయత్నాలు రాయలసీమకు ఎంత ఉపయోగరమన్నది ఇప్పుడు చర్చనీయాంశంగా మారింది. కూటమి ప్రభుత్వంలోని పార్టీలు ఈ ప్రాజెక్టు అత్యంత ఉపయోగకరమని చెబుతుండగా, ప్రతిపక్ష పార్టీలు మాత్రం ఇది అనవసర ఖర్చని పెదవి విరుస్తున్నాయి. నీటిపారుదల రంగ నిపుణులు మాత్రం ఈ ప్రయోగం నిరుపయోగమని, పోలవరం ప్రాజెక్టుతో కృష్ణాడెల్టాకు నీరిచ్చి శ్రీశైలం వద్ద మిగిలిపోయే కృష్ణాజలాలన్నింటిని రాయలసీమకు మళ్లిస్తే ఈ ప్రాంతం సస్యశ్యామలం అవుతుందని అంటున్నారు. తెలంగాణాలో ఈ ప్రాజెక్టు రాజకీయ వేడి పుట్టిస్తోంది. అక్కడా దీనిపై అధికార, ప్రతిపక్ష పార్టీల మధ్య మాటల యుద్ధం జరుగుతోంది.

2లో



## పోలీసు సబ్ డివిజన్ కార్యాలయాన్ని ప్రారంభించిన రాష్ట్ర మంత్రి బిసి

- డ్రోన్ కోసం రూ.5.50 లక్షలు నిధులు ఇచ్చిన మంత్రి
- మంత్రి బీసి.జనార్ధన్‌రెడ్డి ఘన స్వాగతం పలికిన కూటమి నేతలు



పోలీసు సబ్ డివిజన్ కార్యాలయ ప్రారంభోత్సవంలో పాల్గొన్న మంత్రి బీసి, ఎమ్మెల్యే కోట్ల, పోలీసు ఉన్నతాధికారులు

**డోన్‌రూరల్, మేజర్‌న్యూస్‌ః** పట్టణంలోని రూ.25లక్షలతో నిర్మించిన పోలీస్ సబ్‌డివిజన్ కార్యాలయాన్ని రాష్ట్ర రోడ్లు, భవనాలు, పెట్టుబడులు, మౌళిక సదుపాయాలశాఖ మంత్రి బీసి.జనార్ధన్‌రెడ్డి చేతుల మీదుగా శనివారం డోన్ నియోజకవర్గం ఎమ్మెల్యే కోట్ల జయసూర్యప్రకాశ్‌రెడ్డి, పోలీసు ఉన్నతాధికారులతో కలిసి ప్రారంభించారు. అనంతరం స్థానిక ఆర్‌అండ్‌బీ అతిధి గృహంలో పోలీసు ఉన్నతాధికారులతో ఆయన ప్రెస్‌మీట్‌లో రాష్ట్ర రోడ్లు, భవనాలు, పెట్టుబడులు, మౌళిక సదుపాయాలశాఖ మంత్రి బీసి.జనార్ధన్‌రెడ్డి మాట్లాడుతూ సిఎస్‌ఆర్ నిధులతో డోన్ సబ్ డివిజన్ కార్యాలయంలో నూతన భవనాన్ని పోలీసు సిబ్బంది, అధికారులు ఏర్పాటు చేసుకోవడం ఆనందంగా ఉందన్నారు. కంటికి రెప్పలా ప్రజలను అనునిత్యం కాపాడుతూ తమ యోగక్షేమాలు కూడా మర్చిపోయే శాఖ ఒక్క పోలీసుశాఖ అని చెప్పుకోవడానికి గర్వంగా ఉందన్నారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత పోలీసుశాఖలో విప్లవాత్మక సంస్కరణలు తీసుకొచ్చామన్నారు. ఏదైనా అవాంఛనీయ సంఘటనలు, సభలు, సమావేశాలు, ట్రాఫిక్ వంటి సమస్యలను డ్రోన్‌ల ద్వారా పరిష్కరించడం జరుగుతుందన్నారు.

2లో

## ప్రపంచానికి మార్గదర్శకం గ్రీన్ కో కంపెనీ

- తెలంగాణలో గ్రీన్ ఎనర్జీ ఏర్పాటు చేయాలని నిర్ణయం
- థర్మల్ పవర్ ప్రాజెక్టు ద్వారా ఖర్చు కలుషితం పెరుగుతుంది అనుకున్న సమయానికి ప్రాజెక్టును పూర్తి చేయడం
- అభినందనీయం ఓర్వకల్లులో గ్రీన్ కో ఇంటిగ్రేటెడ్ రెన్యూవబుల్
- ప్రాజెక్టును సందర్శించిన తెలంగాణ డిప్యూటీ సిఎం, ప్రిన్సిపల్ సెక్రటరీలు




మాట్లాడుతున్న టిఎస్ డిప్యూటీ సిఎం భట్టి విక్రమార్క

**ఓర్వకల్లు, మేజర్‌న్యూస్ :** గ్రీన్‌కో కంపెనీ ప్రాజెక్టు ప్రపంచానికి మార్గదర్శకంగా ఉందని తెలంగాణ డిప్యూటీ సిఎం బట్టి విక్రమార్క అన్నారు. శనివారం కర్నూలు జిల్లాలోని ఓర్వకల్లు మండలంలోని గ్రీన్‌కో కంపెనీ ఉత్పత్తి చేస్తున్న పవర్ ప్రొడక్షన్ గురించి తెలుసుకోవడానికి తెలంగాణ డిప్యూటీ సిఎం బట్టి విక్రమార్క, తెలంగాణ రాష్ట్రానికి సంబంధించిన ఎమ్మెల్యేలు, రాష్ట్ర ప్రిన్సిపల్ సెక్రటరీలు వచ్చారు.

7లో

## శివయ్యా...యోగాసనాలతో సంపూర్ణ ఆరోగ్యాన్ని ప్రసాదించు

- మహానందీశ్వరుని చెంతన 11వ యోగాంధ్ర-2025
- దైనందిన జీవితంలో యోగా ఒక భాగం కావాలి - కలెక్టర్ రాజకుమారి

**మహానంది/నంద్యాల కల్చరల్, మేజర్‌న్యూస్ :** మహానందీశ్వరా యోగాసనాలతో ప్రజలకు సంపూర్ణ ఆరోగ్యాన్ని ప్రసాదించి...ప్రతి ఒక్కరిలో ఆధ్యాత్మిక చింతన వచ్చేలా చూడాలని కోరుతూ జిల్లా కలెక్టర్ రాజకుమారి, జాయింట్ కలెక్టర్ విష్ణుచరణ్‌లు శివయ్య చెంతన యోగాంధ్ర-2025ను నిర్వహించారు. రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న యోగాంధ్ర కార్యక్రమంలో ప్రతి ఒక్కరు యోగసనాలు చేసి సంపూర్ణ ఆరోగ్యం, ప్రశాంతతను అలవర్చుకోవాలంటూ యోగాను మన దైనందిన జీవితంలో భాగం కావాలని జిల్లా కలెక్టర్ రాజకుమారి పిలుపునిచ్చారు.



యోగాంధ్రలో స్వామి అమ్మవార్ల చిత్రపటాలకు పూజలు చేస్తున్న కలెక్టర్, జాయింట్ కలెక్టర్

4లో

## పెండింగ్ ప్రాజెక్టులు పూర్తి చేయండి

- సాగునీటి అవసరాలు తీర్చండి
- అప్పుల ఊబిలో ఉన్నప్పుడు పెద్ద ప్రాజెక్టులెందుకు ?
- ఎపి రైతు సంఘం

**కర్నూలు, మేజర్‌న్యూస్‌బ్యూరో :** రాష్ట్రంలో పెండింగ్ ప్రాజెక్టులు పూర్తి చేయాలని, ఇందుకోసం నిధులు కేటాయించాలని ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కె.ప్రభాకర్‌రెడ్డి, రైతు సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి కె.రామకృష్ణ డిమాండ్ చేశారు. రాయలసీమ, ఉత్తరాంధ్ర, ప్రకాశం, నెల్లూరు జిల్లాల సాగునీటి అవసరాలు తీర్చాలని వారు ప్రభుత్వాన్ని కోరారు. శనివారం కర్నూలులో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడారు.

2లో

## గుర్తు తెలియని వాహనం ఢీకొని ఇద్దరు యువకులు అక్కడికక్కడే మృతి


- బక్రీద్ పండుగ వేళ వెలుగోడులో విషాదం
- విషమస్థితిలో మరో యువకుడు.

2లో

సూర్య www.suryaa.com



# పోలవరం టు బనకచెర్ల మనకెంత ఉపయోగం?



(మొదటిపేజీ తరువాయి..)

రాష్ట్రంలో అధికారం మారిన ప్రతిసారీ రాయలసీమను సస్యశ్యామలం చేస్తామన్న నినాదంతో కొత్త ప్రాజెక్టులు తెరమీదకు వస్తున్నాయి. కూటమి ప్రభుత్వానికి ముందుకు అధికారంలో ఉన్న వైఎస్సార్ కాంగ్రెస్‌పార్టీ రాయలసీమ దుర్భిక్ష నివారణ పథకం పేరుతో 44వేల కోట్ల రూపాయల ఖర్చు కాగల పథకానికి శ్రీకారం చుట్టిన విషయం తెలిసిందే. రాయలసీమ ఎత్తిపోతల పథకం పేరుతో ఈ కార్యక్రమాన్ని వైకాపా ప్రభుత్వం ప్రారంభించింది. కృష్ణా నదిలో వరద సమయం తగ్గుతున్న నేపథ్యంలో తక్కువ సమయంలో ఎక్కువ నీటిని రాయలసీమకు మళ్లించాలన్నది ఆ ప్రాజెక్టు లక్ష్యంగా పెట్టుకున్నారు. ఇందుకోసం బనకచర్ల క్రాస్ రెగ్యులేటర్ నుండి ప్రారంభమయ్యే ప్రధాన కాలువల సామర్థ్యం పెంచాలని నిర్ణయించి కాలువలు వెడల్పు చేసే పనులకు శ్రీకారం చుట్టారు. అలాగే పోతిరెడ్డిపాడు హెడ్‌రెగ్యులేటర్ సామర్థ్యం పెంచడం కాకుండా సంగమేశ్వరం నుండి కృష్ణాజలాలను ఎత్తిపోసేందుకు రాయలసీమ ఎత్తిపోతల పథకం పనులు కూడా వైకాపా ప్రభుత్వం ప్రారంభించింది. తెలంగాణా ప్రభుత్వం దీనిపై నేషనల్ గ్రీన్‌ట్రిబ్యునల్‌ను ఆశ్రయించడంతో ఈ ప్రాజెక్టుకు అనుమతులు లేవంటూ ఎన్జీటి దీన్ని ఆపివేయాలని ఆదేశించింది. అయినా పనులు యధాతథంగా కొనసాగించడంతో ప్రాజెక్టు స్థలాన్ని పరిశీలించిన ఎన్జీటి అధికారులు వెంటనే పనులు ఆపివేయాలని ఆదేశించారు. దీంతో పనులు ఆగిపోయాయి. వైకాపా ప్రభుత్వం పెండింగ్ ప్రాజెక్టుల పూర్తికి నడుం బిగించకుండా కొత్త ప్రాజెక్టుతో ముందడుగు వేసి రాయలసీమను సస్యశ్యామలం చేస్తామని చెప్పింది. కొత్త ప్రాజెక్టుతో ప్రజాధనం వృధా అయ్యింది. రాయలసీమకు మాత్రం అవే కష్టాలు కొనసాగుతున్నాయి.

తాజాగా ఏడాది క్రితం తెలుగుదేశం-జనసేన-భాజపా పార్టీల కూటమి అధికారంలోకి వచ్చింది. గోదావరి జలాలను రాయలసీమకు మళ్లిస్తామంటూ ఎన్నికల సభల్లో ఇచ్చిన హామీని నిలబెట్టుకునేందుకు పోలవరం టు బనకచర్ల పేరు మీద కొత్త ప్రాజెక్టును తెరమీదకు తెచ్చారు. ఇందుకోసం 81 వేల కోట్ల రూపాయలు ఖర్చవుతాయని నిర్ణయించారు. ఇది తొలిదశ ఖర్చు మాత్రమేనన్నది గమనార్హం. రాయలసీమ కోసం ఇది అతి బాహుబలి ప్రాజెక్టు అనడంలో ఎలాంటి సందేహం లేదు. అవుకు టన్నెల్ పనులను దశాబ్దాలుగా కొనసాగిస్తున్న తీరు చూస్తే పోలవరం టు బనకచెర్ల ఎప్పుడు పూర్తవుతుంది? ఎప్పటికి రాయలసీమకు గోదావరి జలాల అందుతాయన్నది ఎవరికైనా కలిగే అనుమానమే. రాష్ట్ర విభజన తర్వాత విభజిత రాష్ట్రానికి తొలిసారి అధికారంలోకి వచ్చిన తెలుగుదేశం ప్రభుత్వం 2019 ఎన్నికలకు ముందు అనుమతులిచ్చిన వేదవతి, ఆర్డీఎస్, గుండ్రేవుల ప్రాజెక్టులను ఆ తర్వాత అధికారంలోకి వచ్చిన వైకాపా అటకెక్కిస్తే 2024లో అధికారంలోకి వచ్చిన కూటమి ప్రభుత్వం వీటి ఊసెత్తకుండా కొత్త ప్రాజెక్టును తెరమీదకు తెస్తుండడం ఆశ్చర్యం కలిగిస్తోంది.

ప్రతి ఏటా వృధా అవుతున్న కృష్ణాజలాలను రాయలసీమకు మళ్లిస్తే ఇంతటి బాహుబలి ప్రాజెక్టు అవసరం లేదన్నది నీటిపారుదలరంగ నిపుణులు చెబుతున్న మాట. పోలవరం ప్రాజెక్టు నిర్మాణం కారణంగా గోదావరి జిల్లాల్లోని కృష్ణాడెల్టాకు ఆ నీటిని మళ్లించి శ్రీశైలం వద్ద కృష్ణా జలాశయంలో మిగిలిపోయే నీటిని రాయలసీమకు మళ్లిస్తే సరిపోతుందన్నది నిపుణులు అంటున్నారు. అలాగే సిద్దేశ్వరం వద్ద అలుగు నిర్మిస్తే అతి తక్కువ ఖర్చుతో రాయలసీమను సస్యశ్యామలం చేయవచ్చని వారంటున్నారు. బచావత్ నిర్ణయం మేరకు తుంగభద్ర నది నుండి ప్రతి ఏటా 31.45 టిఎంసిల జలాలు కృష్ణానదికి ఇవ్వాల్సి ఉండగా, 40 సంవత్సరాల సగటు చూస్తే ప్రతి ఏటా 175 టిఎంసిల జలాలు కృష్ణాలో కలుస్తున్నాయని, వీటిని వినియోగించుకునేందుకు 4 నుండి 5 వేల కోట్ల రూపాయలు ఖర్చు చేస్తే రాయలసీమంతటికి (నెల్లూరు, ప్రకాశం జిల్లాలకు కూడా) నీరివ్వచ్చని వారు చెబుతున్నారు. పెండింగ్ ప్రాజెక్టులన్నింటిని పూర్తి చేసినా అవసరమయ్యే నిధులు 10 నుండి 20వేల కోట్ల రూపాయలు కాగా, బాహుబలి ప్రాజెక్టులు ఎందుకంటూ ప్రతిపక్షాలు ప్రశ్నిస్తున్నాయి. రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా భావిస్తున్న కారణంగా దీని నుండి వెనుకడుగు వేస్తుందన్న ఆశలు ఎవరికీ లేవు.

## గుర్తు తెలియని వాహనం ఢీకొని ఇద్దరు యువకులు అక్కడికక్కడే మృతి



వివరాలు సేకరిస్తున్న పోలీస్ సిబ్బంది



యాక్సిడెంట్కు గురైన మోటార్

**వెలుగోడు మేజర్ న్యూస్ :** బక్రీద్ పర్వదినాన వెలుగోడు పట్టణంలో విషాదం చోటు చేసుకుంది . వెలుగోడు పట్టణానికి చెందినముగ్గురు యువకులు వెలుగోడు నుండి ఆత్మకూరు కు మోటార్ సైకిల్ పై వెళ్ళుచున్న సమయంలో స్మృతి వనం దగ్గర్లో ఈ ప్రమాదం సంభవించింది. అయితే ఏదైనా వాహనం ఢీ కొట్టిందా లేక వీరు అదుపుతప్పి పడి ప్రమాదం జరిగిందా తెలియవలసి ఉంది.



సనావుల్లా ఫైల్ ఫోటో



సమీర్ ఫైల్ ఫోటో

వీరిని 108 వాహనంలో వెలుగోడు ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. ఈ రోడ్డు ప్రమాదం లో వెలుగోడు పట్టణా నికి చెందిన సయ్యద్ ముక్బుల్ కుమారుడు సయ్యద్ సమీర్ (20 సంవత్సరాలు) తో పాటు వెలుగోడు పట్టణానికి చెందిన రహమతుల్లా కుమారుడు సనావుల్లా (20 సంవత్సరాలు) వీరిద్దరూ ప్రమాదంలో అక్కడికక్కడే మృతి చెందారు. పట్టణానికి చెందిన మహబూబు భాష కుమారుడు షేక్షా వలి తీవ్ర గాయాలతో విషమ స్థితిలో ఉన్నాడు. ఆత్మకూరు సిఐ రాము, ఆత్మకూరు ఎస్సై నారాయణరెడ్డి ,వెలుగోడు ఎస్సై సురేష్ సిబ్బందితో కలిసి వెలుగోడు ప్రభుత్వ వైద్యశాల చేరుకొని ప్రమాద ఘటనకు సంబంధించిన వివరాలను సేకరిస్తున్నారు. ప్రమాద విషయం తెలిసి వెలుగోడు పట్టణంలోని మృతుల బంధువులు వందలాదిగా వైద్యశాలకు చేరుకొని దుఃఖ సాగరంలో మునిగిపోయారు. వైద్యశాలకు వందలాదిగా ప్రజలు తరలి రావడంతో అక్కడ తొక్కిసలాట జరగకుండా వెలుగోడు ఎస్సై భద్రత ఏర్పాటు చేశారు.

## పోలీసు సబ్ డివిజన్ కార్యాలయాన్ని ప్రారంభించిన రాష్ట్ర మంత్రి బీసి

(మొదటిపేజీ తరువాయి..)

డ్రోన్ కోసం రూ.5.50లక్షలు సొంత నిధులు ఇచ్చిన మంత్రి బీసి.జనార్ధన్‌రెడ్డి సిఏస్ఆర్ కింద చాలామంది దాతలు ముందుకు వచ్చి సహకరిస్తున్న నేపథ్యంలో తాను కూడా తన సొంత నిధుల నుండి రూ.5.50లక్షలు డ్రోన్ ఇవ్వడం జరిగిందన్నారు. గత ప్రభుత్వంలో కక్ష్య సాధింపులకు పోలీసుశాఖను వినియోగించుకుంటే నేడు నిష్పక్షపాతంగా పనిచేస్తున్నామన్నారు. సామాన్యుడికి అన్యాయం జరగని ప్రజాపరిపాలన అందించాలని తరచుగా ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు తమ పరబేధాలు లేకుండా ఫ్యాక్షనిజాన్ని నిర్మూలించారన్నారు. గతంలో ఫ్యాక్షనిస్టులుగా ఉన్నవాళ్ళు నేడు ప్రశాంత, విలాసవంతమైన జీవితం గడుపుతున్నారంటే దానికి కారణం నాడు చంద్రబాబు తీసుకున్న నిర్ణయాలేనన్నారు. చంద్రబాబు, పోలీసుల సహకారంతో సీమలో ఫ్యాక్షనిజం పూర్తిగా నిర్మూలించామన్నారు. మరోసారి వైయస్ఆర్‌సిపి అధికారంలోకి వస్తే గ్రామాలలోని ప్రజలను రెచ్చగొట్టి విధ్వంసం సృష్టించి రాష్ట్రాన్ని సర్వనాశనం చేయడం ఖాయమన్నారు. కూటమి ప్రభుత్వంలో గత ఏడాదికాలంగా ప్రజలు ప్రశాంతంగా జీవించేలా చేస్తున్న పోలీసుశాఖ అని చెప్పడానికి గర్వంగా ఉందన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే కోట్ల సుజాతమ్మ, ఏపి రాష్ట్ర విత్తనాభివృద్ధి కార్పొరేషన్ చైర్మన్ ధర్మవరం మన్నె సుబ్బారెడ్డి, రాయలసీమ రేంజ్ డిఐజి డాక్టర్ కోయ ప్రవీణ్, నంద్యాల జిల్లా ఎస్‌పి ఆదిరాజ్‌సింగ్ రాణా, డోన్ ఆర్‌డిఓ నరసింహులు, డోన్ డిఎస్‌పి శ్రీనివాసులు, ఎస్‌బిఐ సిఐ మోహన్‌రెడ్డి, డోన్ అర్బన్ సిఐ సిఎం.రాకేష్, బనగానపల్లె సిఐ ప్రవీణ్‌కుమార్, బేతంచెర్ల రూరల్ సిఐ మంజునాథ్, ప్యాపిలి సిఐ వెంకటరామిరెడ్డి, డోన్ అర్బన్ ఎస్సైలు శరత్‌కుమార్‌రెడ్డి, నరేంద్రకుమార్, డోన్ రూరల్ ఎస్సై మమత, ఆర్‌అండ్‌బీ డిఈ ప్రసాద్‌రెడ్డి, పంచాయితీరాజ్‌శాఖ డిఈ గంగాధర్, ఆర్‌అండ్‌బి ఏఈ శ్రీహరి, పంచాయితీరాజ్‌శాఖ ఏఈ నారాయణ, తదితరులు పాల్గొన్నారు.

## పెండింగ్ ప్రాజెక్టుల పూర్తి చేయండి

(మొదటిపేజీ తరువాయి..)

ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు రాయలసీమకు గోదావరి జలాలను మళ్లిస్తామని చెబుతూ ఇందుకోసం 81వేల కోట్ల రూపాయల ఖర్చుతో కొత్త ప్రాజెక్టును ప్రతిష్టాత్మకంగా తీసుకుంటున్నారన్న వారు పెండింగ్ ప్రాజెక్టులు ఎందుకు పూర్తి చేయరని ప్రశ్నించారు. గోదావరి-బనకచెర్ల ప్రాజెక్టు ద్వారా రాయలసీమలో మూడు లక్షల ఎకరాల కొత్త ఆయకట్టుకు నీరిస్తామని, 20లక్షల ఎకరాల ఆయకట్టును స్థిరీకరిస్తామంటున్నారని, అంతకు ముందు చంద్రబాబు వేసిన ప్రాజెక్టులను అటకెక్కించమెందుకని వారు ప్రభుత్వాన్ని నిలదీశారు. 2018లో చంద్రబాబు స్వయంగా శంఖుస్థాపన చేసిన వేదవతి ఎత్తిపోతలకు 2వేల కోట్ల రూపాయలు ఖర్చు చేస్తే 80వేల ఎకరాలకు నీరు అందించవచ్చని వారు చెప్పారు. రాష్ట్ర జలవనరులశాఖ మంత్రి నిమ్మల రామానాయుడు చేసిన ప్రకటన మేరకు 4వేల కోట్ల రూపాయలు ఖర్చు చేస్తే వెలిగొండ ప్రాజెక్టు పూర్తి చేసి ప్రకాశం, నెల్లూరు, కడప జిల్లాల్లోని కరవు పీడిత ప్రాంతాల్లో 4లక్షల ఎకరాలకు సాగునీరు, 100 గ్రామాలకు తాగునీరు అందివ్వవచ్చన్నది మరచిపోయారా అని వారు ప్రశ్నించారు. ఉత్తరాంధ్ర మూడు జిల్లాల్లో వంశధార ఫేజ్1,2తో పాటు, గొట్ట బ్యారేజీ నిర్మాణానికి 173 కోట్ల రూపాయలు ఖర్చు చేస్తే 1.50లక్షల ఎకరాలకు సాగునీరు, నారాయణపురం ఆనకట్ట కోసం 263 కోట్ల రూపాయలు ఖర్చు చేస్తే 36,691 ఎకరాలకు, పైడిగాము, నాగావళి ప్రాజెక్టులకు 38 కోట్ల రూపాయలు ఖర్చు చేస్తే 36,708 ఎకరాలకు 5వేల కోట్ల రూపాయలు ఖర్చు చేస్తే పశ్చిమ గోదావరి, ఉమ్మడి కృష్ణాజిల్లాల్లో 4.80లక్షల ఎకరాలకు సాగునీరు, 21లక్షల జనాభాకు తాగునీరు అందివ్వవచ్చని, ఇలాంటివి ఎన్నో పెండింగ్ ప్రాజెక్టులున్నాయని, వాటిని పూర్తి చేయకుండా కొత్త ప్రాజెక్టు ఎందుకని వారు ప్రశ్నించారు. పెండింగ్‌లో ఉన్న ప్రాజెక్టులు పూర్తి చేసేందుకు 13,844 కోట్ల రూపాయలు మాత్రమే అవసరం కాగా, వీటి వల్ల కొత్తగా 13,80,529 ఎక రాలకు సాగునీరు అందివ్వవచ్చని, అలాగే 50లక్షల మందికి తాగునీరు కూడా ఇవ్వవచ్చని వారు చెప్పారు. ఈ ప్రాజెక్టులను పూర్తి చేయకుండా అప్పులు చేసి మరీ 81వేల కోట్ల రూపాయలు ఖర్చు చేయడమేమిటని వారు ప్రభుత్వాన్ని నిలదీశారు. ఎవరి మేలు కోసం ఈ ప్రాజెక్టు చేపడుతున్నారన్నది ప్రజలకు చెప్పాలని వారు డిమాండ్ చేశారు.

## భక్తిశ్రద్ధలతో బక్రీద్ వేడుకలు

**ఆస్పరి, మేజర్ న్యూస్ :** మండల పరిధిలోని గ్రామాల్లో భక్తిశ్రద్ధలతో బక్రీద్ వేడుకలు నిర్వహించారు. శనివారం బక్రీద్ సందర్భంగా ముస్లింసోదరులు ఈద్గాల వద్ద ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. అనంతరం ముస్లిం సోదరులు ఒకరినొకరు ఆలింగనం చేసుకొని ఈద్ ముబారక్ శుభాకాంక్షలు తెలియజేశారు. బక్రీద్ సందర్భంగా గ్రామాల్లో ఏలాంటి ఆవాంఛనీయ సంఘటనలు జరగకుండా పోలీస్ బందోబస్తు నిర్వహించారు.

# తక్కువ పెట్టుబడితో అధిక దిగుబడులు



రైతులకు అవగాహన కల్పిస్తున్న శాస్త్రవేత్తలు

**కోవెలకుంట్ల, మేజర్‌న్యూస్ :** రైతులు తక్కువ పెట్టుబడితో అధిక దిగుబడులు సాధించాలని బనగానపల్లె కృషి విజ్ఞాన కేంద్రం శాస్త్రవేత్తలు శ్రీనివాసులు, రమణయ్యలు రైతులకు సూచించారు. శనివారం మండలంలోని కలుగొట్ల, రేవనూరు, జోళదోరాసి గ్రామాల్లో కేంద్ర వ్యవసాయ మంత్రిత్వ శాఖ, భారత వ్యవసాయ పరిశోధనా మండలి సంయుక్తంగా కృషి విజ్ఞాన కేంద్రం యాగంటిపల్లె ఆధ్వర్యంలో వికసిత కృషి సంకల్ప అభియాన్ కార్యక్రమాన్ని నిర్వహించారు. రైతులు శాస్త్రీయ సలహాలు పాటించి తక్కువ పెట్టుబడితో ఎక్కువ ఆదాయం వచ్చే పంటలను సాగు చేసుకోవాలని వారు తెలిపారు. ఖరీఫ్‌లో చేపట్టాల్సిన సన్నద్ధత కార్యక్రమం, భూసార ఆధారిత ఎరువులు, యాజమాన్య పద్ధతులు, ప్రస్తుత పంటల్లో ఎరువుల మోతాదు గురించి వివరించారు. మొక్కజొన్న, కంది, వరి, సోయాబీన్ పంటల్లో సస్యరక్షణ చర్యలైన విత్తన శుద్ధి, తెగుళ్లు, పురుగు మందుల యాజమాన్య పద్ధతులపై అవగాహన కల్పించారు. అనంతరం ప్రకృతి వ్యవసాయంలో బీజామృతం తయారీ విధానంపై రైతులకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో శాస్తవేత్తలతో పాటు వ్యవసాయ అధికారి నిరంజన్, డిఆర్సీ నంద్యాల ఏఓ ప్రభావతమ్మ, రైతులు, తదితరులు పాల్గొన్నారు.

## నిరసన కార్యక్రమాన్ని ఉపాధ్యాయులు జయప్రదం చేయండి

**బనగానపల్లి రూరల్ న్యూస్:** బనగానపల్లె పట్టణంలోని యుటిఎఫ్ ప్రాంతీయ కార్యాలయంలో మండల అధ్యక్షులు ఎన్ ప్రతాప్ గారి ఆధ్వర్యంలో టీచర్లకు వెబ్ కౌన్సిలింగ్ నిర్వహించడానికి ప్రభుత్వం ఏర్పాట్లు చేయడాన్ని వ్యతిరేకిస్తూ మండల కార్యవర్గ సమావేశాన్ని ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా జిల్లా సహాధ్యక్షులు కే సత్య ప్రకాష్ మాట్లాడుతూ ఉపాధ్యాయ బదిలీలలో సెకండ్ గ్రేడ్ టీచర్లకు మాన్యువల్ కౌన్సిలింగ్ నిర్వహిస్తామని కమిషనర్ గారు ఉపాధ్యాయ సంఘాలకు అంగీకారాన్ని తెలియజేశారు. ఈ విధంగా ప్రభుత్వ అధికారులు మాట మార్చి ఉపాధ్యాయులను ఇబ్బందులకు గురి చేయడం సరికాదన్నారు. సెకండ్ గ్రేడ్ ఉపాధ్యాయులు వెబ్ ఆప్షన్స్ పెట్టుకోమని ప్రభుత్వం ఒత్తిడి చేస్తే వెబ్ ఆప్షన్స్ ను వ్యతిరేకించాల న్నారు. అంతే కాకుండా రేపు జిల్లా విద్యాశాఖ కార్యాలయాల నిరసన కార్యక్రమం నిర్వహిస్తామని ఉపాధ్యాయ సంఘాల ఐక్యవేదిక పిలుపునిచ్చింది . నిరసన కార్యక్రమంలో ఉపాధ్యాయులు పాల్గొని ఈ కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులందరు పాల్గొని ఈ కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని



యుటిఎఫ్ నాయకుల సమావేశ దృశ్యం

తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల ప్రధాన కార్యదర్శి ఎం వెంకటేశ్వర్లు ,ఎం విజయకుమార్ ,ఎం సతీష్ ,కే గోపాల్, కే మల్లికార్జున ,జిల్లా ఆడిట్ కన్వీనర్ ,యు దస్తగిరి ,వై మనోహర ,వీర కుమార్ రెడ్డి సన్నన్న ,బి సుధాకర్ ,శ్రీ కృష్ణయ్య మొదలైన వారందరూ పాల్గొన్నారు.

## వెంకరాముడు మృతి బాధాకరం...
## : వై.నాగేశ్వరరావుయాదవ్

**ప్యాపిలి, మేజర్‌న్యూస్ :** మండల పరిధిలోని కలచట్ల గ్రామానికి చెందిన టిడిపి ఎస్సిసెల్ అధ్యక్షులు, సీనియర్ తెలుగుదేశం పార్టీ నాయకులు వెంకటరాముడు ఆకస్మిక మృతి చాలా బాధాకరమని జాతీయ బీసి సంక్షేమ సంఘం రాష్ట్రశాఖ అధ్యక్షులు, టిడిపి రాష్ట్ర కార్యదర్శి, ఉమ్మడి కర్నూలు జిల్లా కేడిసిఎంఎస్ ఛైర్మన్ వై.నాగేశ్వరరావుయాదవ్, జాతీయ బీసి సంక్షేమ సంఘం రాష్ట్రశాఖ ప్రధాన కార్యదర్శి, సీనియర్ పాత్రికేయుడు టి.మద్దిలేటిలు అన్నారు. శనివారం వెంకటరాముడు మృతి చెందాదరన్న సమాచారం అందుకొని వారు కలచట్ల గ్రామానికి చేరుకొని వెంకటరాముడు కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలిపారు. అంతకుముందు వెంకటరాముడు మృతదేహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. తెలుగుదేశం పార్టీ తరపున అన్ని విధాలుగా అండగా ఉంటామని కుటుంబానికి భరోసా కల్పించారు. ఈ కార్యక్రమంలో కలచట్ల గ్రామ టిడిపి నాయకులు ప్రసాద్, ఎన్.రంగాపురం మద్దిలేటి, ప్యాపిలి బాలరంగన్న, పెద్దపూదిళ్ళ పెద్దఓబులేసు, గ్రామ టిడిపి కార్యకర్తలు పాల్గొన్నారు.



వెంకటరాముడు మృతదేహానికి నివాళులు అర్పిస్తున్న టిడిపి నాయకులు

## పల్లా సింహాచలం మృతి పట్ల ప్రగాఢ సానుభూతి వ్యక్తం చేసిన మంత్రి బీసీ



**బనగానపల్లి మేజర్ న్యూస్ :** తెలుగుదేశం పార్టీ రాష్ట్ర అధ్యక్షులు పల్లా శ్రీనివాసరావు తండ్రి, మాజీ ఎమ్మెల్యే పల్లా సింహాచలం మృతిపట్ల తన ప్రగాఢ సానుభూతి తెలిపిన రాష్ట్ర రోడ్లు మరియు భవనాలు, పెట్టుబడులు, మౌలిక సదుపాయాల శాఖ మంత్రి బిసి జనార్దన్ రెడ్డి గతంలో తెలుగుదేశం పార్టీ నాయకుడిగా, 1994లో విశాఖ 2 ఎమ్మెల్యేగా విజయం సాధించి విశాఖ అభివృద్ధికి కృషి చేసిన నాయకుడు పల్లా సింహాచలం పల్లా సింహాచలంగారి ఆత్మకు శాంతి చేకూరాలని భగవంతుడిని ప్రార్థిస్తున్నా అన్నారు.

## కొత్తూరు సుబ్బరాయుడిని దర్శించుకున్న తెలంగాణా సంగీత నాటక అకాడమీ ఛైర్‌పర్సన్



ఛైర్ పర్సన్‌ను సత్కరిస్తున్న దృశ్యం

**నంద్యాల అర్బన్, మేజర్ న్యూస్ :** పాణ్యం మండలంలోని ఎస్.కొత్తూరు గ్రామంలో వెలిసిన ప్రముఖ శైవ క్షేత్రం శ్రీ సుబ్రమణ్యేశ్వర స్వామిని తెలంగాణా రాష్ట్ర సంగీత నాటక అకాడమీ ఛైర్ పర్సన్ అలేఖ్యా కుంజాల శనివారం దర్శించుకున్నారు. ఈ సందర్భంగా ఆలయ ప్రధాన అర్చకులు సురేష్ శర్మ, ఆలయ సిబ్బంది సుబ్బారెడ్డి, నాగేశ్వర్‌రావులు ఆమెకు మర్యాదపూర్వకంగా స్వాగతం పలికి స్వామి వారికి అభిషేకాలు, అర్చనలు, ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ఆశీర్వాద మండపంలో స్వామి వారి శేష వస్త్రాలు, శాలువా, పూలమాలలతో ఘనంగా సత్కరించి లడ్డు ప్రసాదాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఛైర్ పర్సన్ బంధువులు, తదితరులు పాల్గొన్నారు.

## మృతుడి కుటుంబ సభ్యులకు రూ.5లక్షల చొప్పున ప్రమాద భీమా

**– మాజీ మార్కెట్‌యార్డు ఛైర్మన్**



**ఆదోని, మేజర్ న్యూస్ :** మండల పరిధిలోని చిన్నహరివాణం గ్రామానికి చెందిన టీడీపీ నాయకులు చాకలి షేకన్న మృతి చెందడం వలన వారి కుటుంబ సభ్యులకు రూ.5లక్షల చొప్పున ప్రమాద భీమా అందజేసినట్లు మాజీ మార్కెట్‌యార్డు ఛైర్మన్ మదిరె భాస్కర్‌రెడ్డి పేర్కొన్నారు. శనివారం చిన్నహరివాణం గ్రామస్థులు మదిరె భాస్కర్‌రెడ్డిని కలిసి పూలమాలలతో సన్మానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, 3నెలల రకితం టీడీపీ నాయకులు మృతి చెందిన విషయం పాఠకులకు విధితమే. మృతి చెందిన విషయాన్ని తెలుసుకొన్న వారి కుటుంబ సభ్యులకు పార్టీ సభ్యత్వం ఉన్నందున తెలుగుదేశం పార్టీ కార్యాలయం దృష్టికి తీసుకెళ్ళి ప్రమాద భీమా కింద ఒకొక్కరికి రూ.5లక్షలు అందజేయడం పట్ల ఆయనకు చిన్నహరివాణం గ్రామస్థులు, ఆర్.కె. రామకృష్ణారెడ్డి, తెలుగుదేశం పార్టీ నాయకులు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో టీడీపీ నాయకులు సౌదీ రవూఫ్, ఫక్రుద్దీన్, మద్దికెర రామకృష్ణ, ఎం.డి.హుసేన్, తిమ్మప్ప, నాగరాజు, తదితరులు పాల్గొన్నారు.

## అంతర్జాతీయ వైద్య సదస్సులో పాల్గొన్న నంద్యాల వైద్యుడు డాక్టర్ చిత్తలూరి మణిదీప్

**బెంగళూరులో చెవి శస్త్ర చికిత్సల 7వ అంతర్జాతీయ సదస్సు..**

**చెవి ప్రత్యక్ష శస్త్ర చికిత్స పై చర్చకు సమన్వయ కర్తగా వ్యవహరించిన మణి దీప్**



**నంద్యాల టౌన్ మేజర్ న్యూస్ :** ఇటీవల బెంగళూరులో జరిగిన ఏడవ అంతర్జాతీయ ప్రత్యక్ష శస్త్ర చికిత్సల సదస్సులో రివిజన్ కొలీస్టీయటోమా ప్రత్యక్ష శస్త్ర చికిత్స పై ముగ్గురు జాతీయ స్థాయి చెవి శస్త్ర చికిత్సల నిపుణులు డాక్టర్ విజయలక్ష్మి, డాక్టర్ సింగరి ప్రభాకర్, డాక్టర్ పలనియప్పన్ లతో నిర్వహించిన చర్చకు నంద్యాలకు చెందిన మధుమణి నర్సింగ్ హెూమ్ చెవి ముక్కు గొంతు శస్త్ర చికిత్స నిపుణులు డాక్టర్ చిత్తలూరి మణిదీప్ సమన్వయకర్తగా వ్యవహరించారు. జాతీయ చెవి ముక్కు గొంతు వైద్య నిపుణుల సంఘం మాజీ అధ్యక్షులు డాక్టర్ విజయేంద్ర డాక్టర్ మణిదీప్ కు ప్రశంసా పత్రం అందజేసి అభినందించారు. అంతర్జాతీయ సదస్సులో సమన్వయకర్తగా పాల్గొని ప్రశంసా పత్రం అందుకున్న డాక్టర్ మణిదీప్ కు ఐఎంఏ రాష్ట్ర మాజీ అధ్యక్షులు డాక్టర్ రవి కృష్ణ, ఐఎంఏ రాష్ట్ర ఉపాధ్యక్షులు డాక్టర్ విజయభాస్కర రెడ్డి, నంద్యాల అధ్యక్షులు డాక్టర్ మధుసూదనారావు, కార్యదర్శి డాక్టర్ పనిల్ కుమార్,నంద్యాల సీనియర్ వైద్యులు డాక్టర్ సహదేవుడు, ఐఎంఏ రాష్ట్ర కమిటీ సభ్యులు డాక్టర్ మధుసూదన్ రెడ్డి అభినందనలు తెలిపారు.

## భక్తిశ్రద్ధలతో భక్రీదు వేడుకలు



**పెద్దకడుబూరు మేజర్ న్యూస్:** పెద్దకడుబూరు మండల పరిధిలోని చిన్న తుంభళం కల్లుకుంట. మేకడోనా. హెచ్ మురువణీ. పెద్దకడుబూరు. బసలదోడ్డి. కంభళదిన్నే. జాలవాడీ కంభళదహాల్. నౌలకల్. గంగులపాడు. తదితర గ్రామాలలో శనివారం ముస్లిం సోదరులు భక్తిశ్రద్ధలతోభక్రీదు వేడుకలను ఘనంగా జరుపు కున్నారు. ముందుగా మండల కేంద్రమ్మైన పెద్దకడుబూరుగ్రామంలో ముస్లింలు ఉదయం నూతన వస్త్రాలను ధరించి గ్రామానికి సమీపంలో ఉన్న ఈద్గా మైదానం వద్దకు వెళ్లి అక్కడ,ప్రత్యేక ప్రార్థనలు చేశారు. అలాగే మిగతా గ్రామాలలో కూడా ముస్లీం సోదరులు అయా మసీదుల వద్దకు వెళ్లి అక్కడ ప్రత్యేకంగా ప్రార్థనలు చేసి అనంతరం ఒకరినొకరు ఆలింగనం చేసుకొంటు శుభాకాంక్షలు తెలియ జేశారు. ఈకార్యక్రమంలో అయాగ్రామాల మత గురువుపెద్దలు ముస్లీంలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

సూర్య



# శివయ్యా...యోగాసనాలతో సంపూర్ణ ఆరోగ్యాన్ని ప్రసాదించు



మహానందీశ్వర ఆలయం ఆవరణంలో యోగాంధ్రలో పాల్గొని యోగాసనాలు వేస్తున్న కలెక్టర్ రాజకుమారి

(మొదటిపేజి తరువాయి..)

శనివారం మహానంది పుణ్యక్షేత్ర ప్రాంగణంలో 2వేల మందిచే నిర్వహించిన యోగాంధ్ర కార్యక్రమాన్ని కలెక్టర్‌తో పాటు జాయింట్ కలెక్టర్ విష్ణుచరణ్‌లు జ్యోతి వెలిగించి ప్రారంభించారు. ఈసందర్భంగా జిల్లా కలెక్టర్ రాజకుమారి మాట్లాడుతూ జూన్ 21న అంతర్జాతీయ యోగా దినోత్సవ సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వం ఆదేశాల మేరకు నెలరోజుల పాటు రాష్ట్ర వ్యాప్తంగా ఊరువాడా యోగాంధ్ర కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందన్నారు. ఇందులో భాగంగా ప్రతి ఒక్కరు యోగాసనాలు వేసి సంపూర్ణ ఆరోగ్యం, ప్రశాంతతను అలవర్చుకోవాలన్నారు. నిత్యం యోగాసనాలు వేయడం ద్వారా అనేక రుగ్మతలను దూరం చేసుకొనేందుకు వీలుంటుందని కలెక్టర్ తెలిపారు. 2047నాటికి స్వర్ణాంధ్ర విజన్‌లో భాగంగా ప్రతి ఒక్కరు ఆనందంగా, ఆరోగ్యంగా ఉండాలనేదే రాష్ట్ర ప్రభుత్వం ప్రధాన లక్ష్యమన్నారు. యోగాంధ్ర కార్యక్రమంలో భాగంగా జిల్లాలో కార్యక్రమాలను నిర్వహించడం జరుగుతుందన్నారు. ప్రముఖ పర్యాటక ప్రాంతాలైన శ్రీశైలం, మహానంది, అహోబిలం, బెలుం గుహలు, పచ్చర్ల జంగిల్ క్యాంప్‌లో యోగా నిర్వహించుకునేలా పకడ్బందీ ప్రణాళిక రూపొందించి అమలు చేస్తున్నట్లు కలెక్టర్ తెలిపారు. జిల్లాలో ఉన్న మాస్టర్ ట్రైనర్స్‌లచే ఈనెల 21వ తేదీన జరిగే అంతర్జాతీయ యోగా దినోత్సవం సందర్భంగా పెద్ద ఎత్తున 8లక్షల మంది యోగాంధ్రలో పాల్గొనేలా శిక్షణ ఇవ్వడం జరుగుతుందన్నారు. జాయింట్ కలెక్టర్ విష్ణుచరణ్ మాట్లాడుతూ జూన్ 21వ తేదీన అంతర్జాతీయ యోగా దినోత్సవం సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు నెల రోజుల పాటు యోగాంధ్ర నిర్వహించుకుంటున్నామన్నారు. అంతకు ముందు రామచంద్ర మిషన్ యోగా గురువు ఆషా, బృంద సభ్యులు యోగాంధ్రలో వృక్షాసనం, వక్రాసనం,



యోగాసనాలలో భాగంగా ధ్యానం చేస్తున్న జాయింట్ కలెక్టర్ విష్ణుచరణ్

సేతు బందాసం, తాడాసనం, ఉత్తాన పాదాసనం, పవనముక్తాసనం, అర్ధచక్రాసనం, శలభాసనం, ఉష్టాసనం, పాదహస్తాసనం, దండాసనం మొదలైన ఆసనాలను వేయించారు. అలాగే కపాలబాతి, అనులోమ, విలోమ, శీతలి, భ్రామరి మొదలైన విధానాలతో ప్రాణాయామం చేయించారు. ఈకార్యక్రమంలో దేవస్థానం ఇఓ శ్రీనివాసరెడ్డి, నంద్యాల ఆర్డీవో విశ్వనాథ్, డిఎంహెచ్ఓ వెంకటరమణ, ఆయుష్ సీనియర్ మెడికల్ అధికారి యశోధర, జిల్లా అధికారులు పాల్గొన్నారు.

## వైసీపీ కౌన్సిలర్ల రాజీనామా

## డ్రామాలను ప్రజలు గమనిస్తున్నారు...

**ఆదోని, మేజర్ న్యూస్ :** ఆదోని మున్సిపాలిటీలో వైఎస్సార్ పార్టీ అధికారం చెలాయిస్తూ, ఆదోని అభివృద్ధి చేయడం చేతకాక డ్రామాలు చేస్తున్నారని బిజెపి నాయకులు మధుసూదన్ శర్మ ఎద్దేవా చేశారు. శనివారం ఆయన మాట్లాడుతూ, 7నెలల క్రితం వైస్ ఛైర్మన్లకు విడివిడిగా కుర్చీలు వేయడం లేదని కౌన్సిల్ జరగకుండా అడ్డుకోవడమే కాకుండా, తాగునీటి విషయంలో కూడ నిర్లక్ష్యం చేసి కెసి కెనాల్ కాల్వలో నీరు ఉన్నంతవరకు మున్సిపాలిటీలో



మాట్లాడుతున్న బిజెపి నాయకుడు

కుర్చీల కోసం కొట్లాడుకుంటూ, తాగునీటిని నిల్వ చేసుకొనే విషయంలో పాలకవర్గం నిర్లక్ష్యం చేయడం, నెలరోజుల తరువాత ఆదోని పట్టణానికి తీవ్రమైన నీటికొరత వచ్చే పరిస్థితులు వైఎస్సార్‌పార్టీ, మున్సిపల్ పాలక వర్గం సృష్టించిందని విమర్శించారు. నా భార్య లలితమ్మ కౌన్సిలర్‌గా ఉన్న అమరావతి నగర్ వార్డులో అభివృద్ధి పనులు జరగడం లేదని కౌన్సిల్ మీటింగ్‌లో ప్రశ్నించినప్పుడు మీరు పార్టీ మారారుకాబట్టి అభివృద్ధిని అడ్డుకుంటున్నారని మాట్లాడారు. ఇప్పుడేమో వైఎస్సార్ పార్టీ కైన్సిలర్లకు అనుకూలమైన ఛైర్మన్, వైస్ ఛైర్మన్లు అధికారంలో ఉంది కాబట్టి అభివృద్ధి చేస్తామని ప్రగల్భాలు పలికిన వైఎస్సార్ పార్టీ నాయకులు అభివృద్ధి చేయడంచేతకాక ఏం చేయాలో అర్థం కాని పరిస్థితుల్లో రాజీనామాల డ్రామాలకు తెరలేపారని ఆయన విమర్శించారు. ఈ విషయాన్ని పట్టణ ప్రజలు గమనిస్తున్నారని తెలిపారు.

# అసత్య ఆరోపణలపై మున్సిపల్ కమిషనర్ ఆగ్రహం

**ఆళ్లగడ్డ, మేజర్‌న్యూస్ :** పట్టణం లోని ఏఎన్ ఆర్ చికెన్ సెంటర్ నిర్వాహకులు తనపై అసత్య ఆరోపణలు చేయడం పట్ల మున్సిపల్ కమిషనర్ కిషోర్ ఆగ్రహం వ్యక్తం చేశారు. శనివారం ఆయన తన కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ ఆళ్లగడ్డలో శుక్రవారం చికెన్ సెంటర్‌లో శాంపిల్స్ కోసం వెళ్లిన తమ సిబ్బంది, వెటర్నరీ శాఖ అధికారుల విధులను అడ్డుకొని ఏఎన్‌ఆర్ చికెన్ సెంటర్ నిర్వాహకులు వ్యవహరించిన తీరు పై మున్సిపల్ కమిషనర్ కిషోర్ ఆగ్రహం వ్యక్తం చేశారు. తాను లంచం అడిగినట్లు ఫేక్ ఆడియోలు చికెన్ సెంటర్ నిర్వాహకులు సృష్టించారని





ఆయన ఆరోపించారు. తాను ఏప్రిల్ 14 (అంబేద్కర్ జయంతి) రోజున ప్రొద్దుటూరుకు రమ్మని చెప్పినట్లు ఫేక్ ఆడియోలు తయారు చేశారన్నారు. ఏప్రిల్ 14న తాను తమిళనాడు రాష్ట్రంలోని రాయ వేలూరులో అనారోగ్యముకు సంబంధించిన ట్రీట్మెంట్ కు వెళ్లడం జరిగిందన్నారు. ట్రీట్మెంట్ కి వెళ్లిన తాను ప్రొద్దుటూరుకు అదే రజు వచ్చి వారితో మాట్లాడమని ఎలా అంటామని కమిషనర్ కిషోర్ తెలిపారు. శాంపిల్స్ కోసం వెళ్లిన అధికారులను దౌర్జన్యంగా తోసి క్రిమి కీటకాల పురుగుల మందు తీసుకొని మేము తాగుతామంటూ భయభ్రాంతులకు గురి చేయడంతో పాటు, తనపై అబద్ధపు నిందారోపణలు చేసిన సదరు చికెన్ సెంటర్ నిర్వాహకులపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని కిషోర్ హెచ్చరించారు.

## ఆలూరు గ్రంథాలయంలో "సూక్తి చంద్రిక" "పుస్తక పరచయసభ

**పెద్దకడుబూరు మేజర్ న్యూస్ :** పెద్దకడ బూర్ మండల పరిధిలోని,కంభళదహల్ గ్రామంలో స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో గణితోపాధ్యాయుడుగా పని చేస్తున్న ప్రముఖకవి బాలసాహిత్యవేత్త ,బాలబంధు డా. గద్వాల సోమన్న "సూక్తి చంద్రిక" పుస్తక పరిచయ సభ శాఖా గ్రంథాలయం ,ఆలూరు



,కర్నూలు జిల్లాలో, స్థానిక గ్రంథాలయ అధికారి విజయ భాస్కర్ సమక్షంలో ఘనంగా జరిగింది.బాలల కోసం గ్రంథాలయ సంస్థ ఏర్పాటు చేసిన "వేసవి పునశ్చరణ కార్యక్రమం" లో భాగంగా ముగింపు సందర్భంగా విశ్రాంత మండల విద్యాధికారిణి, సంఘ సేవకరాలు, బహు భాషాకోవిదురాలు హత్తి బెళగల్లు రామలిం గమ్మ. అలాగే విశ్రాంత డి. పి.ఓ శ్రీనివాసులు చేతుల మీదగా ఆవిష్కరిస్తూ,పిల్లలకు పరిచయం చేశారు.ఈ కార్యక్రమంలో విశ్రాంత ప్రధానోపాధ్యాయులు వీరస్వామి, ఈరన్న,దేవదానం,విశ్రాంత మాజీ సైనికుడు నర్సిరెడ్డి,బాటప్ప,విశ్రాంత గ్రంథాలయ అధికారి నీరుగంటి వెంకటేశ్వర్లు,పద్యకవి ఈశ్వరప్ప,తెలుగు భాషోపాధ్యాయులు మల్లికార్జున,మహదేవి మొదలగు వారు పాల్గొన్నారు.కృతికర్త గద్వాల సోమన్నను సాహితీమిత్రులు ఉపాధ్యాయులు,శ్రేయోభిలాషులు.అభినందించారు.

## అహోబిలంలో ఎలక్ట్రికల్ శాఖ చీఫ్ ఇంజనీర్ పూజలు



చీఫ్ ఇంజనీర్ కు నరసింహస్వామి చిత్రపటాన్ని అందిస్తున్న ప్రధాన అర్చకులు

**ఆళ్లగడ్డ ,మేజర్ న్యూస్ :** మండలంలోని ప్రముఖ పుణ్య క్షేత్రమైన అహోబిలం లో శనివారం ఏపీ ఎస్పీడీసీఎల్ తిరుపతి చీఫ్ ఇంజనీర్, ఆదిశేషయ్య కుటుంబ సమేతంగా సందర్శించి శ్రీ లక్ష్మీనరసింహస్వామి వారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. దిగు అహోబిలం క్షేత్రంలో దేవస్థానం ప్రధానార్చకులు కీడాంబి వేణుగోపాల్ స్వామి ఆయన గోత్రనామాలతో పూజలు నిర్వహించి శ్రీ నవ నరసింహస్వామి వారి చిత్రపటాన్ని, తీర్థ ప్రసాదాలను అందజేసి ఆశీర్వచనం పలికారు. ఈ కార్యక్రమంలో ఆళ్లగడ్డ విద్యుత్ శాఖ ఇన్చార్జి ఏ.డి.ఈ రమేష్ కుమార్, ఏ.ఈ కృష్ణయ్య కూడా పాల్గొన్నారు.

**పీఎం సూర్యఘర్ లక్ష్యాలను చేరుకోవాలి :** పీఎం సూర్య ఘర్ పథకం కింద కేంద్ర ప్రభుత్వం నిర్దేశించిన లక్ష్యాలను అధిగమించాలని ఎలక్ట్రికల్ శాఖ చీఫ్ ఇంజనీర్, నంద్యాల జిల్లా నోడల్ అధికారి ఆదిశేషయ్య విజ్ఞప్తి చేశారు. పీఎం సూర్యకర్ పథకం కింద సోలార్ రూఫ్ టాప్ ఏర్పాటు చేసుకునే వినియోగదారులకు కేంద్ర ప్రభుత్వం 78,000/- రూ. సబ్సిడీగా ఇవ్వడం జరుగుతుందని ఆయన తెలిపారు. పీఎం సూర్యఘర్ పథకాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని చీఫ్ ఇంజనీర్ ఆదిశేషయ్య విజ్ఞప్తి చేశారు.

## పవనపుత్రునికి విశేషంగా పూజలు



అగ్రహారం ఆంజనేయస్వామికి విశేషంగా అలంకరించి దృశ్యం

**హొళగుంద,మేజర్‌న్యూస్ః** హొళగుందకు కిలో మీటర్ దూరంలో ఉన్న అగ్రహారం ఆంజనేయస్వామికి (పవన పుత్రుడు) శనివారం భక్తులు విశేషంగా పూజలు చేశారు. అర్చకులు ఉదయాన్నే గణపతిపూజా, ఆంజనేయ స్వామి వారికి పంచామృతాభిషేకం, సుప్రభాతసేవా ,మహామంగళాతి పూజలను చేశారు.భక్తులు అధిక సంఖ్యలో హజరైయ్యారు .స్వామి వారిని ప్రత్యేకంగా అలంకరించారు.వచ్చిన భక్తులకు తీర్థప్రసాదం అందించారు.ఆదేవిధంగా స్థానిక కోటాంజనేయ స్వామి వారికి ,బాలాంజనేయస్వామి వారికి కూడా భక్తులు విశేషంగా పూజలు చేశారు.

## జగన్ రెడ్డి రాష్ట్ర ప్రజలకు క్షమాపణలు చెప్పాలి

**ః- టిడిపి నంద్యాల పార్లమెంట్ అధ్యక్షురాలు పార్వతమ్మ**

**కల్లూరు, మేజర్‌న్యూస్ ః** రాష్ట్ర రాజధానిపై దుష్ప్రచార దాడి చేయించినందుకు మాజీ సిఎం జగన్‌రెడ్డి క్షమాపణలు చెప్పాలని టిడిపి నంద్యాల పార్లమెంట్ అధ్యక్షురాలు పార్వతమ్మ అన్నారు. శనివారం ఆమె మాట్లాడుతూ కుంభకోణాల నుండి ప్రజా దృష్టి మళ్లించేందుకు జగన్‌రెడ్డి దుష్ప్రచారాలు చేస్తున్నారన్నారు. ఆచార్య నాగార్జునుడు ప్రపంచ స్థాయి విశ్వవిద్యాలయం నిర్వహించిన ప్రాంతం అమరావతి, ప్రముఖ భౌద్ధ క్షేత్రం అమరావతి, శాతవాహనుల రాజధాని అమరావతి అని అన్నారు. ఇంతటి పవిత్రమైన అమరావతిపై సాక్షి చానల్‌లో జగన్ డైరెక్షన్‌లో దుష్ప్రచారం దాడి చేయడం దారుణమన్నారు. అమరావతిపై దుష్ప్రచార దాడి చేయించినందుకు, మహిళల శీల హననం చేయించినందుకు వెంటనే రాష్ట్ర ప్రజలు, మహిళలకు, బడుగు, బలహీన వర్గాలకు, ఆధ్యాత్మికవాదులకు క్షమాపణలు చెప్పాలన్నారు. సైకో జగన్‌రెడ్డికి ఆ పార్టీ 11సీట్లకే పరిమితమైనా ఇంకా మార్పు రాలేదన్నారు. భవిష్యత్తులో ఇలాంటి నీచ ప్రచారాలు జరగకుండ ఉండాలంటే ప్రజలందరు తగు నిరసనలు తెలియజేయాల్సిన అవసరం ఉందన్నారు.




పార్వతమ్మ, టిడిపి నంద్యాల పార్లమెంట్ అధ్యక్షురాలు

# వైభవంగా శ్రీలక్ష్మీభూదేవి చెన్నకేశవస్వామి కళ్యాణ మహోత్సవం

**వెల్దుర్తి, మేజర్‌న్యూస్‌:** మండల పరిధిలోని ఎస్.పేరెముల గ్రామంలో ఈనెల 6వ తేది నుండి 7వ శనివారం రెండు రోజుల పాటు శ్రీలక్ష్మిభూదేవి చెన్నకేశవస్వామిల కళ్యాణమహోత్సవం అంగరంగ వైభవంగా నిర్వహించినట్లు గ్రామ పెద్దలు, గ్రామప్రజలు పేర్కొన్నారు. ఈ సందర్భంగా శనివారం మద్యాహ్నం 12:05 గంటలకు చిత్త నక్షత్రయుక్త అభిజిత్ లగ్న శుభపుష్కరంశము నందు శ్రీలక్ష్మిచెన్నకేశవస్వామి వారి కళ్యాణం తదుపరి పల్లకిసేవ మహోత్సవాలను వేదపండితులచే వైభవంగా నిర్వహించినట్లు గ్రామస్తులు తెలిపారు. అలాగే శ్రీలక్ష్మిచెన్నకేశవ స్వాముల నూతన కళ్యాణ విగ్రహాలను దాతలు కీశే.బొంతల లక్ష్మిరెడ్డి, బొంతల లక్ష్మిదేవమ్మల కుమారుడు బొంతల రామకృష్ణారెడ్డి, భార్య రమణమ్మ, వీరి కుటుంబం సభ్యులు సమర్పించారు. వీరి ఆధ్వర్యంలో స్వామి, అమ్మవార్లకు ఘనంగా కళ్యాణం నిర్వహించడం జరిగిందని గ్రామపెద్దలు తెలిపారు. కళ్యాణోత్సవ కార్యక్రమానికి తరలివచ్చిన భక్తులకు విగ్రహాల దాతలు ఉదయం అల్పాహారం, మద్యాహ్నం భోజనం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ ప్రజలు అధిక సంఖ్యలో తరలివచ్చి స్వామి అమ్మవార్ల కళ్యాణాన్ని తిలకించారు.


పురోహితుల ఆధ్వర్యంలో స్వామి అమ్మవార్లకు కళ్యాణం నిర్వహిస్తున్న దాతలు

# టిడిపికి కార్యకర్తలే అధినేతలు : మంత్రి బీసి.జనార్ధన్‌రెడ్డి


మంత్రి బీసికి స్వాగతం పలుకుతున్న మన్నె సుబ్బారెడ్డి, టిడిపి నాయకులు

**డోన్‌రూరల్, మేజర్‌న్యూస్‌:** తెలుగుదేశం పార్టీకి కార్యకర్తలే అధినేతలు అని రోడ్లు, భవనాలశాఖ మంత్రి బీసి.జనార్ధన్‌రెడ్డి స్పష్టం చేశారు. శనివారం పట్టణంలోని ఏపి విత్తనాభివృద్ధి కార్పొరేషన్ చైర్మన్ ధర్మవరం మన్నె సుబ్బారెడ్డి స్వగృహానికి మంత్రి బీసి.జనార్ధన్‌రెడ్డి విచ్చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత వైయస్ఆర్‌సిపి పాలనలో అరాచకాలకు గురైన ప్రతి ఒక్క టిడిపి కార్యకర్తకు న్యాయం జరుగుతుందని భరోసా ఇచ్చారు. పార్టీ కష్టకాలంలో ఉన్నప్పుడు పనిచేసిన ప్రతి ఒక్క కార్యకర్తను పార్టీ గుర్తించుకుంటుందని, ఎవ్వరు అధైర్యపడాల్సిన పనిలేదని మంత్రి బీసి స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో పట్టణ టిడిపి అధ్యక్షులు చాటకొండ శ్రీనివాసులు, మాజీ ఎంపిపి ఆర్‌ఈ.రాఘవేంద్ర, డోన్ నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ యువనేత ధర్మవరం మన్నె గౌతమ్‌కుమార్‌రెడ్డి, టిడిపి ఎస్సిసెల్ రాష్ట్ర అధికార ప్రతినిధి గంధం శ్రీనివాసులు, పట్టణ బీసిసెల్ అధ్యక్షులు చక్రపాణిగౌడ్, మధుసూదన్‌గౌడ్, చిన్నకాంతు, బోయ వీరాంజి, గంధం చరణ్, సీసంగుంతల బబ్లూయాదవ్, కార్యకర్తలు పాల్గొన్నారు.

# ఇంటర్ సప్లిమెంటరీ ఫలితాల్లో 69.33 శాతం ఉత్తీర్ణత

### – ఒకేషనల్ కోర్సులో 89 శాతం ఉత్తీర్ణత


జిల్లా డిఐఇఓ శంకర్‌నాయక్

**నంద్యాల, మేజర్‌న్యూస్ బ్యూరో :** రాష్ట్ర ఇంటర్ మీడియట్ విద్యాశాఖ గత మేలో నిర్వహించిన సప్లిమెంటరీ పరీక్షల్లో నంద్యాల జిల్లాలో 69.33 శాతం ఉత్తీర్ణత సాధించారు. ఒకేషనల్ కోర్సులో 89 శాతం ఉత్తీర్ణత సాధించారు. వివరాల్లోకి వెళితే...జిల్లాలోని 21 ప్రభుత్వ జూనియర్ కళాశాలల నుంచి మొదటి సంవత్సరంలో 1088 విద్యార్థులు హాజరుకాగా 536 విద్యార్థులు, రెండవ సంవత్సరంలో 477 విద్యార్థులు హాజరుకాగా 327 విద్యార్థులు ఉత్తీర్ణత సాధించారు. 57 ప్రైవేటు జూనియర్ కళాశాలల నుంచి మొదటి సంవత్సరంలో 2875 విద్యార్థులు హాజరుకాగా 1012 విద్యార్థులు, రెండవ సంవత్సరంలో 2053 విద్యార్థులు హాజరుకాగా 1395 విద్యార్థులు ఉత్తీర్ణత, హైస్కూలు ప్లస్‌లో మొదటి సంవత్సరంలో 17 విద్యార్థులు హాజరుకాగా 11 విద్యార్థులు , రెండవ సంవత్సరంలో 10 విద్యార్థులు హాజరుకాగా 10 విద్యార్థులు ఉత్తీర్ణత, ఆరు ఎపిఎస్‌డబ్ల్యుఆర్ జూనియర్ కళాశాలల నుంచి మొదటి సంవత్సరంలో 35 విద్యార్థులు హాజరుకాగా 31 విద్యార్థులు, రెండవ సంవత్సరంలో 17 విద్యార్థులు హాజరుకాగా 15 విద్యార్థులు ఉత్తీర్ణత, మూడు ఎపిటిడబ్ల్యుఆర్ జూనియర్ కళాశాలల నుంచి మొదటి సంవత్సరంలో 29 విద్యార్థులు హాజరుకాగా 26 విద్యార్థులు, రెండవ సంవత్సరంలో 5 విద్యార్థులు హాజరుకాగా 5 విద్యార్థులు ఉత్తీర్ణత, 19 మోడల్ స్కూల్ జూనియర్ కళాశాలల నుంచి మొదటి సంవత్సరంలో 481 విద్యార్థులు హాజరుకాగా 242 విద్యార్థులు, రెండవ సంవత్సరంలో 233 విద్యార్థులు హాజరుకాగా 179 విద్యార్థులు ఉత్తీర్ణత, మూడు బిసి రెసిడెన్షియల్ జూనియర్ కళాశాలల నుంచి మొదటి సంవత్సరంలో 14 విద్యార్థులు హాజరుకాగా 10 విద్యార్థులు, రెండవ సంవత్సరంలో 8 విద్యార్థులు హాజరుకాగా 8 విద్యార్థులు ఉత్తీర్ణత, 20 కెజిబివి జూనియర్ కళాశాలల నుంచి మొదటి సంవత్సరంలో 303 విద్యార్థులు హాజరుకాగా 194 విద్యార్థులు , రెండవ సంవత్సరంలో 89 విద్యార్థులు హాజరుకాగా 66 విద్యార్థులు ఉత్తీర్ణత సాధించారు. ఒకేషనల్ కోర్సులో 11 ప్రభుత్వ జూనియర్ కళాశాలల నుంచి మొదటి సంవత్సరంలో 170 విద్యార్థులు హాజరుకాగా 122 విద్యార్థులు, రెండవ సంవత్సరంలో 51 విద్యార్థులు హాజరుకాగా 42 విద్యార్థులు ఉత్తీర్ణత సాధించారు. 21 ప్రైవేటు జూనియర్ కళాశాలల నుంచి మొదటి సంవత్సరంలో 272 విద్యార్థులు హాజరుకాగా 161 విద్యార్థులు, రెండవ సంవత్సరంలో 241 హాజరుకాగా 217 విద్యార్థులు ఉత్తీర్ణత, 2 ఎపిటిడబ్ల్యుఆర్ జూనియర్ కళాశాలల నుంచి మొదటి సంవత్సరంలో 4 విద్యార్థులు హాజరుకాగా ఇద్దరు విద్యార్థులు ఉత్తీర్ణత సాధించినట్లు డిఐఇఓ శంకర్‌నాయక్ తెలిపారు. జనరల్ విభాగంలో మొదటి సంవత్సర 43శాతం, రెండవ సంవత్సరం 69.33, ఒకేషనల్ విభాగంలో మొదటి సంవత్సరం 64 శాతం, రెండవ సంవత్సరం 89శాతం ఉత్తీర్ణత సాధించినట్లు ఆయన తెలిపారు.

# త్యాగానికి ప్రతీక బక్రీద్..!

### ఈద్గా, మసీదుల్లో ప్రత్యేక ప్రార్థనలు





**ఎమ్మిగనూరు టౌన్, మేజర్ న్యూస్ :** త్యాగానికి ప్రతి రూపంగా బక్రీద్ పండుగను శనివారం ఎమ్మిగనూరులో ముస్లింలు భక్తిశ్రద్ధలతో ఘనంగా జరుపుకున్నారు. పట్టణంలోని కమిటీ రోడ్డు, పార్క్ రోడ్డు ఈద్గాల్లో, ఆయా మసీదుల్లో ప్రత్యేక ప్రార్ధనలు చేశారు. ఈద్గాలోని మత పెద్దలు సయ్యద్ మహమ్మద్ హుస్సేన్ పీరా, కైరుల్లా మౌలానాలు మాట్లాడుతూ త్యాగానికి పర్యాయపదం బక్రీద్ అని, సమాజ శ్రేయస్సుకు ప్రతి ఒక్కరూ బేధాలు లేకుండా జీవించాలన్నదే మహమ్మద్ ప్రవక్త బోధన అన్నారు. హజ్రత్ ఇబ్రహీం చేసిన మహోన్నత త్యాగం మానవాళికి గొప్ప సందేశాన్ని అందించిందన్నారు. ఇస్మాయిల్ జ్ఞాపకార్థం త్యాగనిరితిని గుర్తు చేసుకోవడం అందరి విధి అన్నారు. సమాజంలో ప్రతి ఒక్కరూ చెడును వీడి దైవచింతలో జీవించాలన్నారు. స్వచ్ఛమైన మనసుతో ఆపదలో ఉన్నవారికి సహాయం చేసే గుణం అలవర్చుకోవాలన్నారు. ఖుర్బానీని ప్రారంభించి బంధువులకు, మిత్రులకు మాంసాహారం పంచిపెట్టారు. పేదవారికి వస్త్ర దానం తోచిన సహాయం చేశారు. ప్రార్థన అనంతరం ముస్లింలు ఒకరికొకరు అలింగనం చేసుకుని బక్రీద్ శుభాకాంక్షలు తెలుపుకున్నారు.

# ఇంటర్ సప్లిమెంటరీ ఫలితాల్లో కళాశాల టాపర్‌గా జి.రమ్య



**ప్యాపిలి, మేజర్‌న్యూస్‌:** రాష్ట్ర ప్రభుత్వం శనివారం విడుదల చేసిన ఇంటర్మీడియట్ పరీక్ష ఫలితాలలో ప్యాపిలి ప్రభుత్వ జూనియర్ కళాశాల విద్యార్థిని రమ్య(462-470) మార్కులతో కళాశాల టాపర్‌గా నిలిచిందని కళాశాల ప్రిన్సిపాల్ సుబ్రహ్మణ్యం శనివారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జూనియర్ ఎంపిసి నందు జి.రమ్య(462-470), ఎస్.సానియా(415-470), జూనియర్ బైపిసి నందు టి.పూజిత(410-440), ఎస్.మైమున్‌జాత్(360-440), జూనియర్ సిఈసి నందు ఎస్ఎండి.గౌస్‌మోహిద్దిన్(426-500), జి.స్వాతి(387-500), కె.లహరి(366-500), జూనియర్ హెచ్‌ఈసి నందు బి.శ్రీనివాసులు(403-500), గూని వంశీ(351-500)లు ఉత్తీర్ణత సాధించారన్నారు. అలాగే మొదటి సంవత్సరం ఇంటర్మీడియట్ ఫలితాలలో 31శాతం మొదటి ఫలితాల్లో నమోదుకాగా 15శాతం పెరిగి సప్లిమెంటరీ ఫలితాల్లో 46శాతం నమోదైందన్నారు. అదేవిధంగా ఇంటర్ రెండవ సంవత్సరం విభాగంలో మొదటి ఫలితాల్లో 78శాతం నమోదవగా 2శాతం పెరిగి సప్లిమెంటరీ ఫలితాల్లో 80శాతం నమోదైందన్నారు.

# పండుగ రోజు విషాదం..!

### రోడ్డు ప్రమాదంలో వ్యక్తి మృతి




**ఎమ్మిగనూరు టౌన్, మేజర్ న్యూస్ :** ఎమ్మిగనూరు మండలం బనవాసి వద్ద శనివారం బక్రీద్ పండుగ రోజు రోడ్డు ప్రమాదంలో షాకీర్ అనే వ్యక్తి మృతి చెందిన సంఘటన చోటుచేసుకుంది. వివరాలు ఇలా ఉన్నాయి ఆదోని పట్టణం కౌడల్ పేట్ కు చెందిన షాకీరు బక్రీద్ పండుగను ఆదోని కుటుంబ సభ్యులతో కలిసి పండగ చేసుకుని తిరిగి భార్య ఊరు అయిన ఎమ్మిగనూరు పట్టణంలో ఎన్టీఆర్ కాలనీకి వస్తుండగా ఎదురుగా వస్తున్న కారు ఢీకొని చనిపోయాడు. కారును ఓవర్టేక్ చేస్తూ వెళుతుండగా ఎమ్మిగనూరు నుంచి ఆదోని వైపు వెళుతున్న కారు ఢీకొంది. షాకీర్ తలకు , కాళ్ళకు, చేతులకు బలమైన రక్తగాయం కాగా వెంటనే హైవే పెట్రోలింగ్ పోలీస్ వారు అంబులెన్స్ లో ఎమ్మిగనూరు ప్రభుత్వ ఆసుపత్రి కి పంపగా ఆసుపత్రిలో చనిపోయాడు. రూరల్ పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్న.

# త్యాగానికి ప్రతీక బక్రీద్

### –ఈద్గాలలో, మసీదులలో ప్రత్యేక ప్రార్థనలు

**నంద్యాల కల్చరల్, మేజర్‌న్యూస్ :**దైవంపట్ల విశ్వాసానికి ప్రతీకగా నిర్వహించే బక్రీద్ పండుగను నంద్యాల పట్టణ ప్రజలు శనివారం ఘనంగా జరుపుకున్నారు. నంద్యాల బొమ్మలసత్రం ఈద్గాలో మతగురువు మౌలానా మహబూబ్‌బాషా భీమవరం, ఈద్గాలో మౌలానా అబ్దుల్ హాజి, ఎస్ఆర్‌బీసి ఈద్గాలో ముఫ్తీ మహమ్మద్ రఫి, సాయిబాబానగర్‌లో ఈద్గాలో నంద్యాల జిల్లా ఇమాముల సంఘం అధ్యక్షులు అంజాద్‌బాషా సిద్దిఖీలు ప్రత్యేక ప్రార్థనలు చేయించారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ ప్రతి మనిషి ప్రవక్త సూచించిన ఆధ్యాత్మిక ధ ర్మంలో జీవించాలని ఓర్పు, సహనాన్ని పెంచుకుని స్వార్థ బుద్ధిని విడనాడాలని సూచించారు. అందరూ కలిసి మెలసి హిందువులైనా, క్రైస్తవులైనా, ముస్లింలైనా ఏకభావంతో ఉండాలన్నారు. ప్రార్థనల్లో భాగంగా లతిఇయా మస్జీద్‌లో రాష్ట్ర మైనారిటీస్ ఫైనాన్స్ కార్పొరేషన్ చైర్మన్, టీడీపీ మైనారిటీస్ సెల్ రాష్ట్ర అధ్యక్షులు మౌలానా షేక్ ముస్తాబ్ అహమ్మద్ నమాజ్ చదివించారు. పవిత్రమైన బక్రీద్ పండుగ మన రాష్ట్రానికి శాంతిని, ఐక్యతను, అభివృద్ధిని తీసుకుని రావాలని, ప్రతి ఇంటిలో ఆనందాన్ని నింపాలని కోరుకుంటూ ముస్లిం సోదరులకు బక్రీద్ పండుగ శుభాకాంక్షలు తెలిపారు.


ఒకరికొకరు శుభాకాంక్షలు తెలుపుకుంటున్న దృశ్యం

సూర్య
www.suryaa.com



# మండలాల్లో ఘనంగా బక్రీద్ వేడుకలు



**ఆళ్లగడ్డ, మేజర్ న్యూస్ :** ఆళ్లగడ్డలో బక్రీద్ వేడుకలను ముస్లింసోదరులు ఘనంగా జరుపుకు న్నారు.. శనివారం ఉదయం లింగందిన్నె రోడ్డులో ఉన్న ఈద్గాలో వేడుకలు జరుపుకున్నారు.. స్థానిక మసీదులో నుంచి ముస్లిం సోదరులు తక్బీర్ చదువుతూ ఈద్గాకు చేరుకున్నారు. ఈ సందర్భంగా ఆళ్లగడ్డ మండలం ప్రభుత్వ ఖాజీ, పాత మసీదు ఇమామ్ హాజీ మహమ్మద్ జాఫర్ సాదిక్ బక్రీద్ పండగ గొప్పదనాన్ని వివరించారు. బక్రీద్ పండగ త్యాగానికి ప్రతీక అన్నారు. దైవ ప్రవక్త ఇబ్రహీం మహెూన్నత త్యాగాన్ని స్మరి%శీ%చుకుంటూ బక్రీద్ జరుపుకుం టున్నమన్నారు. త్యాగం అనేది స్వార్థాన్ని త్యజింప చేస్తుందని స్వార్థం వీడిన నాడే ప్రజలకు సేవ చేయవచ్చు అన్నారు. ప్రతి ఒక్కరూ తమకున్నంతలో ఇతరులకు సహాయం చేయాలన్నారు. ప్రత్యేక ప్రార్థనల అనంతరం ముస్లిం సోదరులు ఒకరినొకరు ఆలింగనం చేసుకొని ఈద్ ముబారక్ చెప్పుకున్నారు.. ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పట్టణ పోలీసులు బందోబస్తు ఏర్పాటు చేశారు.. అలాగే మండలంలోని ఓబులంపల్లి, బాచేపల్లి , కోట కందుకూరు, పెద్ద చింత కుంట, పెరాయిపల్లి తదితర గ్రామాలలో బక్రీద్ పండుగను ముస్లిం సోదరులు ఘనంగా నిర్వహించుకున్నారు. ఈ కార్యక్రమంలో ఆళ్లగడ్డ ముస్లిం వెల్ఫేర్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి అమీర్ భాష, ఆవాజ్ కమిటీ రాష్ట్ర సభ్యులు ముల్లా నిజాముద్దీన్, తాలూకా అధ్యక్షులు ఇస్మాయిల్ బేగ్, ఆళ్లగడ్డ జేఏసీ కన్వీనర్ బీరువాల భాష, ముస్లిం పెద్దలు జమాల్ వలి, హుస్సేన్ భాష, మహబూబ్ బాషా, చాక్లెట్ భాష , హకీమ్ తదితరులు పాల్గొన్నారు.



**పాణ్యం, మేజర్‌న్యూస్ :** మండలంలో బక్రీద్ వేడుకలు శనివారం ఘనంగా నిర్వహించారు. బక్రీద్ (ఈదుల్ జోహా) త్యాగాలకు, నిజాయితీ ప్రతిరూపం. ప్రతి ముస్లీం తన జీవితంలో నిజాయితీ, విశ్వాసం కలిగి ఉండాలని సూచిస్తుంది. ఈద్గాలలో ముస్లీం సోదరులు ప్రత్యేక నమాజ్‌లో పాల్గొన్నారు. ఒకరికొకరు ఆత్మీయ ఆలింగనం చేసుకుని శుభాకాంక్షలు తెలుపుకున్నారు. అనంతరం కుటుంబ సభ్యులు, బంధు మిత్రులతో విందులో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో మండల హాజీ హుస్సేన్ బాషా, ప్రజలు, తదితరులు పాల్గొన్నారు.




ర్యాలీగా వెళ్తున్న ముస్లీం కులస్తులు

**హొళగుంద,మేజర్‌న్యూస్:** హొళగుంద మండలంలోని శనివారం బక్రీద్ పండుగను ముస్లీం కులస్తులు ఘనంగా జరపుకున్నారు.స్థానికంలోని ఉన్న వివిధ మసీదులకు చెందిన ముస్లీం కులస్తులు ఉదయాన్నే ర్యాలీగా బయలు దేరి ఈద్గా వద్ద భక్తిశ్రద్ధలతో నమాజ్ చేశారు.మత గురువు బోధనను భక్తిశ్రద్ధలతో విని అల్లాహ మక్బార్ అంటు నమాజ్ చేశారు.మండలంలోని ఎల్లార్తి,గజ్జహళ్లి. వందవాగలి,సుళవాయి.ఇంగళదహాల్,హెబ్బటం,నెరణికి ఇతరగ్రామాల్లో బక్రీద్ పండుగను ఘనంగా జరుపుకు న్నారు.ఈ సందర్బంతగా ఒకరినోకరు అలింగన చేసుకుని బక్రీద్ శుభాకాంక్షలు తెలుపుకున్నారు.

## బక్రీద్ పండుగ సందర్భంగా పటిష్ట పోలీసు బందోబస్తు

– డ్రోన్ కెమెరాలతో నిఘా




**నంద్యాల అర్బన్, మేజర్‌న్యూస్ :** బక్రీద్ పండుగ సందర్భంగా జిల్లా వ్యాప్తంగా పటిష్ట పోలీసు బందోబస్తు ఏర్పాటు చేసినట్లు జిల్లా ఎస్పీ అధిరాజ్ సింగ్ రాణా తెలిపారు. జిల్లా వ్యాప్తంగా ఆయా పోలీసు స్టేషన్‌ల పరిధిలోని ఈద్గాలు, మసీదుల వద్ద ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరుగకుండా చర్యలు తీసుకున్నారు. ముస్లీం సోదరులు నమాజ్‌కు పెద్ద సంఖ్యలో మసీదులు, ఈద్గాల వద్ద రానున్న సందర్భంగా పటిష్ట భద్రతతో పాటు ట్రాఫిక్ అంతరాయం కలుగకుండా పార్కింగ్ స్థలాలను కేటాయించారు. ప్రార్ధనా స్థలాలు, ఆయా పరిసరాల్లో డ్రోన్ కెమెరాలతో నిఘా పెట్టారు.



**– మాజీమార్కెట్ యార్డ్ డైరెక్టర్ ఎస్ ఎం బాష**

**– మండలంలో భక్తి శ్రద్ధలతో బక్రీద్ పండుగ.**

**సి.బెలగల్ మేజర్ న్యూస్** ఫ సి.బెళగల్ మండలంలోని ఆయా గ్రామాలలో ఘనంగా బక్రీద్ పండగ ఈద్గాలో నిర్వహించారు.బక్రీద్ పండగ హజ్రత్ ఇబ్రహీం త్యాగ నిరతికి ప్రతీకగా నిర్వహించుకునే బక్రీద్ సందర్భంగా ముస్లిం సోదర సోదరీమణులకు 'ఈద్ ముబారక్'. త్యాగ బుద్ధిని,నిజమైన భక్తిప్రపత్తులు కలిగి ఉన్నవారే దైవకృపకు పాత్రులు అవుతారు అనే సూక్తిని బక్రీద్ మనకు తెలియజేస్తోందని బోదించారు.నేటి ఆధునిక కాలంలో సాటి మనిషిని ప్రేమించేవారే నిజమైన దైవబక్తులుగా చెప్పవచ్చు. హజ్రత్ ఇబ్రహీం స్ఫూర్తిగా అందరూ సాటివారిని ఆదరిస్తూ సహృదయంతో ముందుకు సాగాలనీ ఈ సందర్బంగా ముస్లిం సోదరులు నమాజ్ చదువుకొని ఒకరికొకరు అలింగనం చేసుకున్నారు. ఈ కార్యక్రమంలోమాజీ మార్కెట్ యార్డ్ డైరెక్టర్ ఎస్ఎం భాష. సి బెళగల్ ఉపసర్పంచ్ ఇబ్రహీం, మతపెద్దలు తదితర ముస్లిం సోదరులు పాల్గొన్నారు.





**చాగలమర్రి మేజర్ న్యూస్ :** ముస్లీం మతస్తుల ప్రధాన పండుగలలో ఒకటైన, ప్రవక్త ఇబ్రహీం కుమారుడు యిస్మాయిల్ జబీవుల్లా త్యాగానికి ప్రతీకగా నిలిచిన ఈద్-ఉల్-జహా (బక్రీ-ఇద్) పండుగ పర్వదినాన్ని శనివారం మండలంలోని ముస్లీం సోదర, సోదరీ మణులు అత్యంత భక్తి శ్రద్ధలతో నిర్వహించుకున్నారు. మండలంలోని మేజర్ గ్రామ పంచాయితీ చాగలమర్రితో పాటు పెద్దవంగలి, చిన్నవంగలి, ముత్యాలపాడు, మద్దూరు, శెట్టివీడు, మల్లెవేముల తదితర గ్రామాలలో కూడా ముస్లీం సోదరులు అత్యంత భక్తి శ్రద్ధలతో ఈద్-ఉల్-జహా పండుగను జరుపుకున్నారు. ఈ సందర్భంగా చాగల మర్రిలోని చిన్నమకానం వద్ద ఉన్న అరబ్ మస్జిద్ వద్ద కు ముస్లీం సోదరులందరూ ఉదయం 8.00లి గంటల కు చేరుకొని సముహంగా తక్బీర్లు చదువుకుం టూ మేయిన్ బజార్ మీదుగా అడ్డువాగు వద్ద ఉన్న ఈద్-గాహ్ వద్దకు వెళ్ళి 8.30 గంటలకు సామూహి కంగా ప్రత్యేక సమాజులు ఆచరించారు. అలాగే అన్నీ గ్రామాలలో ఊరి బయట ఉన్న ఈద్-గాహ్ ల వద్దకు వెళ్ళి ముస్లీం సోదరులు అక్కడ ప్రత్యేక నమాజ్ ఆచ రించి, అల్లాహ్ యొక్క అనుగ్రహం కోసం, పాప విము క్తి కోసం. లోకకళ్యాణార్థం మత గురువులైన ఇమాం హాఫీజ్ ములా ముజీబుర్ రెహ్మాన్ ఖాజీ ములా యూ నస్ల ఆధ్వర్యంలో ప్రత్యేక నమాజ్, దూవా కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సామూహిక ప్రత్యేక నమాజ్ ఆచరించటానికి చాగలమర్రి ఈద్-గాహ్ వద్దకు వేలదిగా ముస్లీం సోదరులు తరలి రావడం విశే షం. అనం తరం పుర ప్రముఖులు ఒకరికోకరు ఈద్-ఉల్-జహా పండుగ శుభాకాంక్షలు తెలుపుకున్నారు. పండుగను ప్రశాంత వాతవారణంలో నిర్వహించటానికి స్థానిక ఎస్ఐ సురేష్ ఆధ్వర్యంలో పోలీసులు ప్రత్యేక బందోబస్తును ఏర్పాటు చేశారు.



**కోవెలకుంట్ల, మేజర్‌న్యూస్ :** బక్రీద్ పండుగ సందర్భంగా కోవెలకుంట్లలోని ఈద్గాలో ముస్లీంలు ప్రత్యేక ప్రార్ధనలు నిర్వహించారు. ఒకరికొకరు ఆలింగనం చేసుకుని బక్రీద్ శుభాకాంక్షలు తెలుపుకున్నారు. ముస్లీంలు ఉదయాన్నే ఈద్గా వద్దకు చేరుకుని ప్రత్యేక నమాజ్ చేసుకున్నారు. ఈ సందర్భంగా మత పెద్ద మౌలానా బక్రీద్ సందేశాన్ని చదివి వినిపించారు. ముస్లీంలు తమకు తోచిన విధంగా కుర్బాని ఇచ్చి భక్తి భావాన్ని చాటుకోవాలని పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా పోలీసులు ప్రత్యేక బందోబస్తు నిర్వహించారు.



**ఓర్వకల్లు, మేజర్‌న్యూస్ :** త్యాగానికి ప్రతీక బక్రీద్ పర్వదిన వేడుకలు ఓర్వకల్లు మండలంలో శనివారం ఘనంగా జరిగాయి. ముస్లిం సోదరులు అత్యంత భక్తిశ్రద్ధలతో బక్రీద్ వేడుకలను నిర్వహించారు. ఈ సందర్బంగా ఓర్వకల్లు హుసేనాపురం, నన్నూరు, లొద్దిపల్లె గ్రామాలతో పాటు మండల పరిధిలోని వివిధ గ్రామాల్లోని మసీదులు, ఈద్గలకు తెల్లవారుజాము నుండే క్యూకట్టి ప్రత్యేక ప్రారనల్లో పాల్గొన్నారు. నూతన దుస్తులు ధరించి ప్రార్థనలు నిర్వహించారు. ప్రార్థల అనంతరం ఒకరి నొకరు అలింగనం చేసుకుని శుభాకాంక్షలు తెలుపు కున్నారు. ఎలాంటి అవాంచనీయ సంఘటనలు జరుగకుండ ఎస్ఐ సునీల్ కుమార్ దర్గాల వద్ద బందోబస్తు నిర్వహించారు.



**బనగానపల్లి రూరల్ న్యూస్ :** మహెూన్నత త్యాగానికి ప్రతీక అయిన బక్రీద్ పండుగను శనివారం బనగానపల్లె మండల వ్యాప్తంగా, పట్టణంలో ముస్లింలు అత్యంత భక్తిశ్రద్ధలతో జరుపుకున్నారు. ఉదయం వర్షం కారణంగా ఈద్గాలో ప్రార్థనలకు అంతరాయం ఏర్పడడంతో మత పెద్దల సూచనల మేరకు మసీదుల్లో ప్రార్థనలు చేశారు. ఈ సందర్భంగా మసీదుల్లో పేష్మామ్ లు ధార్మిక ఉపన్యాసంతో బక్రీద్ పండుగలోని ఆధ్యాత్మిక విషయాలను వివరించారు. ప్రార్థనల అనంతరం ముస్లింలు ఒకరినొకరు ఆలింగనం చేసుకుని పండుగ శుభాకాంక్షలు తెలుపుకున్నారు. కొంత మంది నమాజు నుంచి స్థానిక ఖబరస్థాన్ లకు చేరుకుని తమ పూర్వీకుల సమాధులను సందర్శించి వారికి నివాళులర్పించారు. తమ, తమ పూర్వీకుల పేరిట చాలా మంది ఖుర్బానీ ఇచ్చి మాంసాన్ని బంధువులు, పేదలకు పంచి పెట్టారు. పండుగ కోసం సొంతిళ్లకు చేరిన పిల్లలు, బంధువులతో అత్యధిక ముస్లింల ఇళ్లు కళకళలాడాయి. చాలా మంది తమ ఇళ్లలో స్నేహితులకు విందులు ఏర్పాటు చేశారు. పండుగ సందర్భంగా పట్టణంలో పలుచోట్ల ట్రాఫిక్ అంతరాయం కలగకుండా బనగానపల్లె సీఐ ప్రవీణ్ కుమార్ ఎస్ఐ లు తమ సిబ్బందితో పటిష్ట చర్యలు చేపట్టారు.



**మిడుతూరు మేజర్ న్యూస్ :** ఈద్గాల వద్ద ప్రార్థనలు చేసిన ముస్లిములు బక్రీద్ పర్వదిన వేడుకలన శనివారం ముస్లిం సోదరులు ఘనంగా జరుపుకున్నారు. ఆయా గ్రామాల్లో ముస్లింలు ఈద్గాల వద్దకు చేరుకుని ఈదుల్- అజా ప్రత్యేక నమాజు చేశారు. అనంతరం ఒకరికొకరు ఆ లింగనం చేసుకుని శుభాకాంక్షలు తెలిపారు మిడుతూరుమండల కేంద్రంలో జరిగిన బక్రీద్ వేడుకల్లో టిడిపి సీనియర్ నాయకుడు కాతా రామచంద్రారెడ్డి ,టిడిపి మండల కన్వీనర్ కాతా రమేష్ రెడ్డి ప్రత్యేక తూవ్వ రామ నాగేశ్వర్ రెడ్డి మండల వైసీపీ కన్వీనర్ తువ్వా లోకేశ్వర్ రెడ్డిశుభాకాంక్షలు తెలిపారు. బైరా పురంలో మొల్ల చకర్ వలి ప్రత్యేక ప్రార్థనలు చేశారు.ప్రేమ, త్యాగం, సహనం, పరోపకారానికి ప్రతిరూపకంగా బక్రీద్ వేడుకలు జరుపుకోవడం ఆనందదాయకమని పేర్కొన్నారు. ప్రతి ఒక్కరూ కుల,మతాలకతీతంగా పరమత సహనం పాటిస్తూ సోదర భావంతో కలిసి మెలిసి జీవించాలని ఆకాంక్షించారు. కార్యక్రమంలో డాక్టర్ ఆర్ఎంపి భాష, ఇమ్రాన్ మొల్ల శాలిమియా ఐటిడీపీ కన్వీనర్ ఇంతియాజ్ భాషా, చాంద్ భాషా, ముస్లిం సోదరులు భక్తిశ్రద్ధలతో పాల్గొన్నారు.



## బనగానపల్లె బైపాస్ నిర్మాణానికి రైతులు సహకరించాలి - మంత్రి బీసీ



సమీక్షా సమావేశంలో పాల్గొన్న మంత్రి బిసి

**బనగానపల్లి మేజర్ న్యూస్:** బనగానపల్లె బైపాస్ నిర్మాణంతో బనగానపల్లె పట్టణం రూపు రేఖలు మారిపోతాయని రాష్ట్ర రోడ్లు మరియు భవనాలు, పెట్టుబడులు, మౌలిక సదుపాయాల శాఖ మంత్రి బీసీ జనార్దన్ రెడ్డి ఆశాభావం వ్యక్తం చేశారు.. బైపాస్ నిర్మాణం బనగానపల్లె అభివృద్ధికి.. ఇది ఎంతగానో దోహదపడుతుందని.. కాబట్టి రైతులందరూ సంపూర్ణ సహకారం అందించి పనులు సజావుగా జరిగేలా తోడ్పాటునివ్వాలని మంత్రి రైతులను కోరారు.. నేడు బనగానపల్లె బైపాస్ నిర్మాణం గురించి స్థానిక తహసిల్దార్ కార్యాలయంలో అధికారులతో మంత్రి సమీక్ష సమావేశం నిర్వహించారు.. ఈ కార్యక్రమంలో భాగంగా బైపాస్ నిర్మాణంతో భూములు కోల్పోతున్న రైతులతో మంత్రి బీసీ జనార్దన్ రెడ్డి ముఖాముఖి చర్చించారు రైతులకు రావాల్సిన బకాయిలను సకాలంలో చెల్లిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో రెవిన్యూ మరియు ఆర్ అండ్ బి శాఖ ఉన్నతాధికారులు పాల్గొని రైతులకు ఉన్న సమస్యలను మంత్రి సమక్షంలో నివృత్తి చేయడం జరిగింది.

# ప్రపంచానికి మార్గదర్శకం గ్రీన్‌కో కంపెనీ



డిప్యూటీ సిఎం భట్టి విక్రమార్కకు స్వాగతం పలుకుతున్న ఎమ్మెల్యే



గ్రీన్ కో పవర్ ప్రాజెక్టు

(మొదటిపేజి తరువాయి..)

ఈ సందర్బంగా అలంపూర్ టోల్‌గేట్ దగ్గర కాంగ్రెస్ నాయకులు గ్రీన్‌కో కంపెనీలో ఎమ్మెల్యే గౌరు చరితారెడ్డి, గ్రీన్‌కో ఎండి చలమలశెట్టి అనిల్‌కుమార్‌లు స్వాగతం పలికారు. అనంతరం వారు గ్రీన్ కోపవర్ ప్రాజెక్టును సందర్శించి, పవర్ ప్రాజెక్టు నిర్వహణ విద్యుత్ ఉత్పత్తి, సామర్థ్యం తదితర విషయాలను టిఎస్ డిప్యూటి సిఎంకు గ్రీన్ కో సిఈఓ వివరించడం జరిగింది. అనంతరం మీడియా సమావేశంలో వారు మాట్లాడుతూ దేశవ్యాప్తంగా పవర్ కనెక్షన్ పవర్ ప్రొడక్షన్ పెంచుకోవాల్సిన అవసరం పెరిగే క్రమంలో ఖర్చు పెరుగుతుందని, పొల్యూషన్ కూడా వస్తుందని ప్రపంచమంతా కూడా గ్రీన్ ఎనర్జీ వైపే చూస్తుందని గ్రీన్ ఎనర్జీ ప్రొడక్ట్ పెంచుకోవాల్సిన అవసరం ఉందన్నారు. వాతావరణ సమతుల్యం కోసం మార్గాలు వెతుక్కునే క్రమంలో భాగంగా పెద్ద ఎత్తున సోలార్ పవర్ విండ్ పవర్‌మాన్ టెస్ట్ సోలార్ పంపు స్టోరేజ్ పవర్ ప్రాజెక్టులను విరివిగా దేశంలోని ఆయా ప్రభుత్వాలు ప్రోత్సహిస్తూ ముందుకు వెళుతున్నాయన్నారు. 2025న్యూ ఎనర్జీ ప్రాజెక్టును తీసుకురావాలని ప్రభుత్వం నిర్ణయం తీసుకుందని గ్రీన్ కో కంపెనీ యాజమాన్యం ఆహ్వానం మేరకు నేడు ప్రాజెక్టును సందర్శించడం జరిగిందన్నారు. 2029-30నాటికి తెలంగాణ రాష్ట్రంలో 20వేల మెగా పవర్ గ్రీన్ ఎనర్జీని ఉత్పత్తి చేయాలనే ఆలోచనతో ఉన్నామని ఏపిలో మొదలు పెట్టిన పవర్ స్టోరేజ్ ప్రొడక్షన్‌లోకి వచ్చి వివిధ రాష్ట్రాలకు సరఫరా చేస్తున్నటువంటి అంశం కూడా చూస్తున్నామని అన్నారు. అలాగే పవర్ ప్రాజెక్టుని తెలంగాణలో ఏర్పాటుకు కొన్ని సంస్థలు ముందుకు రావడం జరుగుతుందని దాదాపు లక్షల కోట్లు పెట్టుబడి పెట్టే విధంగా తెలంగాణ రాష్ట్రంలో చేయడం జరిగిందన్నారు. సోలార్ పవర్‌తో తక్కువ ధరతో పవర్ అందించడం జరుగుతుందని ఏ విధంగా పవర్ ప్రొడక్షన్ జరుగుతుందో తెలుసుకోవడానికి ఇక్కడికి రావడం జరిగిందని సోలార్ ద్వారా 4వేల మెగావాట్ల విద్యుత్ విండ్ హైడ్రా ద్వారా 2వేల ఎనర్జీ ఉత్పత్తి చేయడం జరుగుతుందని ఈ పవర్‌ను వివిధ రాష్ట్రాలకు, ప్రాంతాలకు సప్లై చేసే విధానాన్ని గమనించడం జరిగిందన్నారు. మొట్టమొదటి లార్జెస్ట్ పవర్ గ్రీన్ కో కంపెనీ ఏపిలోని కర్నూలు జిల్లాలో ఏర్పాటు చేసి ప్రపంచానికి మార్గదర్శకంగా నిలిచిందన్నారు. ఇలాంటి ప్రాజెక్టులను భవిష్యత్తులో గ్రీన్‌కో కంపెనీ ముందుకు తీసుకెళ్లాలన్నారు. కార్యక్రమంలో ప్రిన్సిపల్ సెక్రటరీలు, ఎమ్మెల్యేలు, గ్రీన్‌కో ప్రాజెక్టు డైరెక్టర్ శ్రీనివాసరావు, డిప్యూటీ డైరెక్టర్ శ్రీనివాసనాయుడు, ఏపి మాజీ పిసిసి అధ్యక్షుడు గిడుగు రుద్రరాజు, నంద్యాల జిల్లా డిసిసి అధ్యక్షుడు లక్ష్మి నరసింహ యాదవ్, కాంగ్రెస్ పార్టీ బిసి సెల్ స్టేట్ జనరల్ సెక్రటరీ బోయ రమణ, కర్నూలు ఆర్డీ సందీప్ కుమార్, నంద్యాల ఆర్డీఓ, ఓర్వకల్లు తహశీల్దార్ విద్యాసాగర్, గ్రీన్‌కో సిబ్బంది మహేష్, ప్రభాకర్, కిరణ్, కార్తీక్ తదితరులు పాల్గొన్నారు.



విద్యుత్ ఉత్పత్తి, సామర్థ్యం గురించి డిప్యూటి సెఎంకు వివరిస్తున్న దృశ్యం

## చిలకలడోణలో బెల్టు షాపులు

**- పట్టించుకోని ఎక్సైజ్ అధికారులు**

**మంత్రాలయం రూరల్, మేజర్ న్యూస్** : మంత్రాలయం మండల పరిధిలోని చిలకలడోన గ్రామంలో 10బెల్ట్ షాపులు నిర్వహించడం జరుగుతుందని ఎక్సైజ్ అధికారులు పట్టించుకోవడం లేదని ఎమ్మార్పిఎస్ జిల్లా నాయకులు నేపాల్ ఆరోపించారు. శనివారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ, మండలంలో నీరు దొరకడం లేదని మద్యం దొరుకుతుందని ఆవేదన వ్యక్తం చేశారు. బెల్ట్ షాపులో గ్రామంలో నిర్వహించేందుకు టీడీపీ నాయకులు షాపుకు రెండు లక్షల రూపాయలు చొప్పున వసూలు చేస్తున్నారని ఆరోపించారు. సీఎం చంద్రబాబు నాయుడు గ్రామాల్లో బెల్ట్‌షాపులు నిర్వహిస్తే తీవ్రస్థాయిలో వార్నింగ్ ఇచ్చిన టీడీపీ నాయకులు మాత్రం పట్టించుకోవడం లేదన్నారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు బెల్ట్ షాపులు నిర్వహిస్తున్న వారిపై చర్యలు తీసుకోవాలని కోరారు. లేనిపక్షంలో ఎమ్మార్పిఎస్ ఆధ్వర్యంలో ప్రజాసంఘాలు కలుపుకొని ధర్నాలు నిర్వహిస్తామని ఆయన హెచ్చరించారు.

## అల్లా అజ్ఞానుసారం జీవించాలి

**-ఖాజీ అబ్దుల్ హుస్సేన్**

**దొర్నిపాడు మేజర్ న్యూస్ :** అల్లా అజ్ఞానుసారం ప్రతి ఒక్కరు జీవించాలని మండల ఖాజీ అబ్దుల్ హుస్సేన్ సూచించారు శనివారం మండల కేంద్రమైన దొర్నిపాడు లో బక్రీద్ పండగ సందర్బంగా అన్ని గ్రామాల్లోని మసీదుల్లో ముస్లింలు ప్రత్యేక ప్రార్ధనలు నిర్వహించడం జరిగింది మండల కేంద్రంలోని దొర్నిపాడు జీమియా మసీద్ లో ఖాజీ అబ్దుల్ హుస్సేన్ మాట్లాడుతూ అల్లా బోధలు ఆజ్ఞలు గురించి వివరించారు అల్లా అజ్ఞానుసారం ప్రతి ముస్లిమ్ సోదరుడు పేదలకు ఉన్నంతలో దాన ధాన్యలు చేయాలనీ సూచించారు ఈ కార్యక్రమం లో ఖాజీ అబ్దుల్ హుస్సేన్, హాఫిజ్ ముస్లిమ్ సోదరులు పాల్గొన్నారు

## రద్దు చేసిన ప్యాసింజర్, ఎక్స్‌ప్రెస్ రైళ్లను పునరుద్దరించాలి – సీపీఐ



సంతకాల సేకరణ చేస్తున్న సీపీఐ నాయకులు

**ఆదోని, మేజర్ న్యూస్ :** రాయలసీమ జిల్లా కేంద్రాలను కలుపుతూ, నూతన రైలును నడిపి ప్రజలకు మెరుగైన సౌకర్యం కల్పించాలని సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యులు అజయ్‌బాబు, పట్టణ మండల కార్యదర్శులు సుదర్శన్, కల్లుబావి రాజులు పేర్కొన్నారు. శనివారం స్థానిక డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్‌సర్కిల్‌లో సంతకాల సేకరణ కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, ఆదోని రైల్వేస్టేషన్‌కు పురాతనమైన చరిత్ర ఉందని, ఆ స్టేషన్ నుంచి ఎక్కువ సంఖ్యలో ప్రయాణీకులు దూర ప్రాంతాలకు రాకపోకలు కొనసాగిస్తున్నారని, చరిత్ర ఉన్న రైల్వేస్టేషన్‌లో కొన్ని ఎక్స్‌ప్రెస్ రైళ్లను నిలపెట్టకపోవడం దారుణమన్నారు. రాయచూరు నుంచి ఆదోని మీదుగా కాకినాడవరకు రాకపోకలు ఉండేవని, రాయచూరు నుంచి సికింద్రాబాద్ వరకు నడుస్తున్న రైలును గుంతకల్ నుండి వయా ఆదోని రాకపోకలు కొనసాగించాలని, గుంతకల్ నుంచి డోన్ మీదుగా రాక పోకలు నడుస్తున్న ప్యాసింజర్ రైలును నంద్యాల వరకు కొనసాగించాలని కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలకు విజ్ఞాప్తి చేస్తున్నారు. ఈ కార్యక్రమంలో సీపీఐ పట్టణ సహాయ కార్యదర్శి కుమారస్వామి, ఏఐటీయుసీ పట్టణ కార్యదర్శి వెంకన్న, వ్యవసాయ కార్మిక సంఘం కార్యదర్శి కొత్తూరు గంగన్న, రైతు సంఘం కార్యదర్శి బసాపురం గోపాల్, మదిరె ఎల్లప్ప, ఆంజినప్ప, తదితరులు పాల్గొన్నారు.

## ఎన్.ఎమ్.ఎమ్.ఎస్. షైనింగ్ అవార్డులలో సత్తా చాటిన 12 మంది ఎపి మోడల్ స్కూల్ విద్యార్థులు

**పెద్దకడుబూరు మేజర్ న్యూస్ :** కర్నూలు జిల్లా. మండల కేంద్రమైన పెద్దకడు బూరు గ్రామంలోని స్థానిక ఎపిమోడల్ స్కూల్ నందు ఎన్.ఎన్.ఎమ్.ఎస్. పరీక్షలతుది జాబితాలో 12మంది విద్యార్థులు అర్హత సాధించారని పెద్దకడుబూరు ఎపిమోడల్ స్కూల్ ప్రిన్సిపాల్ రంగన్న తెలిపారు..అందులో కె.ప్రణీత్ కుమార్, ఎం.సాయి .అక్షయ,వి.అర్చన,ఎం.పార్థు,ఎం.రాజు,ఎం.రామ్ చరణ్,ఎం.అర్చన, టి.మోషన్న,జి.వీరేంద్ర రెడ్డి,జె.కైలాస్ నాథ్,బి.గాయత్రి,డి.ఖాజా భాషా అర్హత సాధించారు.వీరికి సంవత్సరానికి పన్నెండు వేలు రూపాయలు చొప్పున నాలుగు సంవత్సరాలు పాటు ఉపకార వేతనం లభిస్తుంది అని తెలియజేశారు. అధేవిధం పదవ తరగతి ఫలితాలలో ఉత్తమ ఫలితాలు సాధించిన నలుగురు విద్యార్థులు జి.పార్వతమ్మ,బి.కావేరి,ఆర్.సాయి పూర్విక,బి.సుమంత్ కుమార్ షైనింగ్ స్టార్స్ అవార్డుకు ఎంపిక అయ్యారు అని చెప్పారు. వీరికి సోమవారం (9-06-2025) జిల్లా కేంద్రంలో(కర్నూలు) బహుమతి ప్రధానోత్సవంలో గౌరవ కలెక్టర్, మాన్యశ్రీ మంత్రి గారి చేతుల మీదుగా మెడల్,ప్రశంసాపత్రం, రూ20,వేలునగదు అందజేయనున్నారు.ప్రతిభ చాటిన విద్యార్థులను ప్రిన్సిపాల్,పాఠశాల అధ్యాపక బృందం అభినందించారు.

## సమాజానికి కృతజ్ఞతగా ముందుకు సాగుదాం

**– ఎమ్మార్పీఎస్ జాతీయ అధ్యక్షులు డా. మున్నంగి నాగరాజు**




**నంద్యాల అర్బన్, మేజర్‌న్యూస్ :** సమాజానికి కృతజ్ఞతగా ముందుకు సాగుదామని ఎమ్మార్పీఎస్ జాతీయ అధ్యక్షులు డా. మున్నంగి నాగరాజు అన్నారు. శనివారం స్థానిక నిశాంతి భవనంలో జిల్లా ఎమ్మార్పీఎస్, అనుబంధ సంఘాల కార్యవర్గ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా నాగరాజు మాట్లాడుతూ సామాజిక, ఆర్థిక, రాజకీయ అసమానతలు లేని నూతన సమాజం కాంక్షిస్తూ ఎమ్మార్పీఎస్ తన ప్రయాణాన్ని కొనసాగిస్తుందన్నారు. మాదిగ సమాజానికి దక్కాల్సిన రిజర్వేషన్ హక్కుల కోసం పోరాడుతూనే మరోవైపు నిరాధరణకు గురైన దివ్యాంగులు, వృద్ధులు, వితంతువుల కోసం పోరాడి వారికి పింఛన్లు వచ్చేలా చేశామని తెలిపారు. తెలంగాణా అమరవీరుల కుటుంబాలకు ఉద్యోగ, మహిళా భద్రత కోసం పాస్ట్రాక్ కోర్టులు సాధించామని తెలిపారు. ఈ ఫలాలు కేవలం మాదిగల కోసం కాకుండా అన్ని వర్గాల సంక్షేమం, సామాజిక బాధ్యతతో చేసిన ఉద్యమమని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎంఎస్ఎఫ్ జిల్లా అధ్యక్షులు కత్తి ఓబులేసు, ఎంఎస్ఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు బాయికాటి బెనర్జీ, తదితరులు పాల్గొన్నారు.

# భక్తిశ్రద్ధలతో బక్రీద్ పండుగ..!

## ః– ఈద్గాలు, మసీదుల వద్ద ప్రత్యేక ప్రార్థనల్లో పాల్గొన్న ముస్లింలు

**కర్నూలు క్రైం, మేజర్‌న్యూస్ :** త్యాగానికి ప్రతీకగా జరుపుకునే బక్రీద్ పండుగను ముస్లింలు అత్యంత భక్తిశ్రద్ధలతో జరుపుకున్నారు. శనివారం బక్రీద్ పండుగను పురస్కరించుకుని నగరంలోని పాత ఈద్గా, కొత్త ఈద్గా, ముజఫర్ నగర్ ప్రాంతంలో ఉన్న ఈద్గాతో పాటు ఆయా మసీదులలో ముస్లింలు కుటుంబ సభ్యులతో కలిస ఈద్గాలలో ప్రత్యేక ప్రార్థనలు చేశారు. పాత ఈద్గాలో ఖాజీలు సలీం మౌలానా, కొత్త ఈద్గాలో మాజీద్ మౌలానాల ఆద్వర్యలలో ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. పాత ఈద్గాలో జిల్లా కలెక్టర్ పి రంజిత్ బాషా, మాజీ ఎమ్మెల్యే హాఫీజ్ ఖాన్‌తో పాటు పలువురు రాజకీయ నాయకులు ప్రత్యేక ప్రార్థనలు చేశారు. చిన్న, పెద్ద తేడా లేకుండా ఉదయం 8.30గంటలకే ముస్లింలు నూతన దుస్తులు ధరించి ఈద్గాలకు వచ్చి ప్రార్థనల్లో పాల్గొన్నారు. ఇస్మాయిల్ కలలోఅల్లాహ్ తన కొడుకును బలి ఇవ్వాలని అడిగితే తన కొడుకును ఎందుకు తానే బలికి సిద్ధమయ్యారు. ఆయన త్యాగాన్ని ప్రశంసిస్తూ అల్లాహ్ ఆపాడు. ఆ రోజు సంఘటన జ్ఞాపకార్థం ఒక గొర్రెను బలి ఇచ్చి దానిని అందరు పంచుకొని తినమని దైవవాణి చెప్పింది. ఈ కారణం వలనే కుర్బానీ అనేది బక్రీద్ పండుగలో ఒక ముఖ్య భాగంగా ఖురాన్‌లో ఉంది. దానినే ఇప్పటికీ కొన సాగిస్తున్నారు. సోదరభావంతో దేవునికి బలిచ్చిన జంతువును కుటుంబ సభ్యులు, స్నేహితులు, బంధువులు సమానంగా పంచుకుని మిగిలిన దానిని పేదవారికి దానం చేయడం ఆనవాయితీగా వస్తుంది. ప్రార్థన అనంతరం ఈద్గాలలో ఖాజీలు మాట్లాడుతూ తప్పు చేసిన వారు తమ తప్పును తెలుసుకుని క్షమించమని దేవుడిని కోరి ప్రజలతో మమేకమై శాంతి, సోదరభావంతో కలిసిమెలిసి జీవనం సాగించాలని, సమాజంలో మంచి పేరును సంపాదించుకోవాలని తెలిపారు. ఎలాంటి అవాంచనీయ సంఘటనలు జరుగకుండ జిల్లా ఎస్పీ ఆదేశాల మేరకు డిఎస్పీ శ్రీనివాసాచారి ఆద్వర్యంలో అన్ని స్టేషన్ల సిఐలు, ఎస్ఐలు, పోలీసు సిబ్బంది భారీ బందోబస్తు ఏర్పాటు చేశారు. బక్రీద్ పండుగను పురస్కరించుకుని నగరంలోకి ఉదయం 5గంటల నుండే బస్సులు, వాహనాలు రాకుండ హైవే మీదుగా ట్రాఫిక్ మళ్లింపు చర్యలు చేపట్టారు. హిందువులు ప్రార్థనలకు వస్తున్న వారికి మంచినీరు, మజ్జిగను అందచేసి సోదరభావాన్ని చాటుకున్నారు. దీంతో పాటు కార్పొరేషన్ సిబ్బంది కూడా మంచినీటి వసతి కల్పించారు. ఈ కార్యక్రమలలో సిఐలు విక్రమసింహ, నాగశేఖర్, నాగరాజు రావు, రామయ్యనాయుడు, మన్సూరుద్దీన్, శ్రీధర్, ఎస్ఐలు చంద్రశేఖర్‌రెడ్డి, మోహన్ కిషోర్ రెడ్డి, మల్లికార్జున, సిబ్బంది పాల్గొన్నారు.



ఈద్గాలో ప్రార్థనలు చేయిస్తున్న ఖాజీ



పార్థనల్లో పాల్గొన్న ముస్లింలు



ప్రార్థనల్లో పాల్గొన్న చిన్నారులు

# 9న ప్రజా ఫిర్యాదుల వేదిక

## – కలెక్టర్ రంజిత్ బాషా


**కర్నూలు, మేజర్‌న్యూస్ ప్రతనిధి :** కర్నూలు కలెక్టరేట్ కార్యాలయంలో ఈ నెల 9న సోమవారం జరిగే ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక కార్యక్రమం జరుగుతుందని ఈ కార్యక్రమాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని జిల్లా కలెక్టర్ పి రంజిత్ బాషా శనివారం ఓ ప్రకటనలో తెలిపారు. జిల్లా కేంద్రంతో పాటు అన్ని మండల కేంద్ర ం, మున్సిపల్ కార్యాలయాలు, డివిజన్ స్థాయిలో ప్రజా ఫిర్యాదుల వేదిక కార్యక్రమం జరుగుతుందని తెలిపారు. అర్జీల పరిష్కార సమాచారం కోసం 1100కు ఫోన్ చేసి తెలుసుకోవచ్చున్నారు. ఈ అవకాశాన్ని ప్రజలు వినియోగించుకోవాలన్నారు.



కలెక్టర్ రంజిత్ బాషా

# తెలంగాణ డిప్యూటీ సిఎంకు కాంగ్రెస్ నాయకులు ఘనస్వాగతం

**కర్నూలు క్రైం, మేజర్ న్యూస్ :** తెలంగాణ డిప్యూటీ సిఎం మల్లు భట్టి విక్రమార్క, ఏఐసిసి శాశ్వత ఆహ్వానితులు గిడుగు రుద్రరాజులకు నంద్యాల డిసిసి అధ్య క్షులు జె లక్ష్మి నరసింహ యాదవ్, కర్నూలు సిటీ కాంగ్రెస్ అధ్యక్షుడు షేక్ జిలాని బాషలు ఘనస్వాగతం పలికారు. నంద్యాల జిల్లా పిన్నాపురం సోలార్ పవర్ ప్లాంట్ పర్యవేక్షణకు కర్నూలు మీదుగా వెళుతున్న డిప్యూటీ సిఎం భట్టి విక్రమార్కకి ఉమ్మడి కర్నూలు జిల్లా నాయకులు పుల్లూరు టోల్ ప్లాజా వద్ద పూలమాలలు, శాలువాలతో సత్కరించి స్వాగతం పలికారు. గుండ్రేవుల ప్రాజెక్టును త్వరగా పూర్తి చేస్తే ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాలైన తెలంగాణ, ఏపిలకు నీటి కష్టాలు తీరుతాయని దీంతో ప్రజలకు, రైతులకు ఎంతో ఉపయోగపడుతుందని మాజీ ఎమ్మెల్సీ ఎం సుధాకర్ బాబు, పిసిసి మాజీ ప్రధాన కార్యదర్శి దామోదరం రాధాకృష్ణ, జిల్లా యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు మహేంద్రనాయుడు, నంద్యాల డిసిసి ప్రధాన కార్యదర్శి రజాక్ వలి, కోడుమూరు కోఆర్డినేటర్ అనంతరత్నం మాదిగ, జిల్లా కిసాన్ సెల్ మాజీ అధ్యక్షులు పోతుల శేఖర్, ఐఎన్‌టియుసి ప్రధాన కార్యదర్శి ఎన్ సుంకన్న, జిల్లా ఎస్‌సి సెల్ మాజీ అధ్యక్షులు లాజరస్, కర్నూలు మండల కాంగ్రెస్ అధ్యక్షురాలు హైమావతి, గోవిందు, తిరుపాలు, శ్రీనివాసులు తదితరులు పాల్గొన్నారు.



డిప్యూటీ సిఎంకు స్వాగతం పలికేందుకు వచ్చిన కాంగ్రెస్ నాయకులు

## పినాకలో శిక్షణ పొందిన విద్యార్థులు భవిష్యత్తులో

# గొప్ప స్థాయిలో ఉండాలి

## – ఎంపి బస్తిపాటి నాగరాజు

**కర్నూలు టౌన్, మేజర్‌న్యూస్ :** పినాకలో శిక్షణ పొందిన విద్యార్థులు భవిష్యత్తులో గొప్ప స్థాయిలలో ఉండాలని కర్నూలు ఎంపి బస్తిపాటి నాగరాజు అన్నారు. కర్నూలు పినాక సెంటర్ (శ్రీలక్ష్మి హైస్కూల్)లో 21రోజులు పూర్తి చేసుకుని శుక్రవారం సాయంత్రం ముగింపు వేడుక కార్యక్రమం ఘనంగా జరిగింది. పినాక కోర్సు డైరెక్టర్, ఆర్‌విపిఎస్ రాష్ట్ర అధ్యక్షులు రవికుమార్ ఆహ్వానం మేరకు ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథులుగా కర్నూలు ఎంపి బస్తిపాటి నాగరాజు, కల్లూరు తహశీల్దార్ ఆంజనేయులు పాల్గొని విద్యార్థులను ఉద్దేశించి ప్రసంగించారు. ఈ సందర్భంగా ఎంపి మాట్లాడుతూ అనేక ప్రతికూల పరిస్థితుల్లో కూడా మొక్కవోని దీక్షతో సంపూర్ణ ఆత్మవిశ్వాసంతో కర్నూలు ఎంపి స్థానానికి ప్రయత్నించి తెదేపా జాతీయ అధ్యక్షులు, సిఎం చంద్రబాబునాయుడు ఆశీస్సులతో ఎంపి టికెట్ పొందడమే కాక అఖండ విజయం సాధించామని దీనంతటికి ఆత్మవిశ్వాసం, క్రమశిక్షణే కారణమన్నారు. వాటిని పినాకలో విద్యార్థులకు శిక్షణ ఉచితంగా ఇవ్వడమే కాక భోజనం, వసతి సదుపాయాలు కల్పించిన ఐఆర్ఎస్ అధికారి యాదగిరి, డాక్టర్ లక్ష్మి ప్రసాదులు ఆదర్శనీయులని అన్నారు. తహశీల్దార్ ఆంజనేయులు మాట్లాడుతూ విద్యార్థులు క్రమశిక్షణతో కృషి చేస్తే తప్పకుండ విజేతలవుతారని తమలాంటి పరిస్థితి ఏ విద్యార్థికి రాకూడదన్న ఉద్దేశ్యంతో పదిమందికి విద్య, జ్ఞానాన్ని పంచుతున్న యాదగిరి, డాక్టర్ లక్ష్మి ప్రసాద్‌లు గొప్ప వ్యక్తులన్నారు. అనంతరం ఎంపి, తహశీల్దార్‌లను ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో శ్రీలక్ష్మి హైస్కూల్ డైరెక్టర్ దీక్షిత్, ప్రజా పరిరక్షణ సమితి వ్యవస్థాపక అధ్యక్షులు అడ్వకేట్ బలరాం, కురువ సంఘం ప్రధాన కార్యదర్శి రంగస్వామి, రామకృష్ణ, గణిత అధ్యాపకులు ఈశ్వరయ్య, మాదాసి-మాదారి కురువ హక్కుల పోరాట సమితి వ్యవస్థాపక అధ్యక్షులు మదాసి కురువ సుంకన్న, రాష్ట్ర నాయకులు, గొర్రెల సొసైటీ డైరెక్టర్ డాక్టర్ మద్దిలేటి, పినాక అధ్యక్షులు సునీతారోజ్, జాయిన్, స్వర్ణ విద్యార్థిని, విద్యార్థులు పాల్గొన్నారు.





మాట్లాడుతున్న ఎంపి బస్తిపాటి నాగరాజు



మాట్లాడుతున్న తహశీల్దార్ ఆంజనేయులు

# గార్లదిన్నె గ్రామ కొండ పై పిడుగు

**ప్యాపిలి, మేజర్‌న్యూస్:** మండల పరిధిలోని గార్లదిన్నె గ్రామ సమీపంలో ఉన్న కొండపై శనివారం పిడుగుపడినట్లు గ్రామస్తులు పేర్కొన్నారు. పిడుగుపడిన సమయంలో గ్రామంలోని ప్రజలు భయాందోళనకు గురైనట్లు గ్రామస్తులు తెలిపారు. వర్షం కురిసే ముందు పిడుగుపడినట్లు వారు పేర్కొన్నారు.



కొండపై పిడుగుపడటంతో చెలరేగిన మంటలు

# మూలమటం భీమేశ్వర స్వామి ఆలయ జీర్ణోద్ధరణ



**నంద్యాల అర్బన్, మేజర్‌న్యూస్ :**

నంద్యాల మూలమటంలోని భీమేశ్వర స్వామి ఆలయంలో జీర్ణోద్ధరణ కార్యక్రమం చేపట్టినట్లు ఈఓ వేణునాథ్ రెడ్డి తెలిపారు. ఈ సందర్భంగా ఈఓ మాట్లాడుతూ ఈ కార్యక్రమంలో పట్టణ, గ్రామీణ ప్రజలు విరివిగా పాల్గొని జయప్రదం చేయాలని తెలిపారు. శ్రీ గణపతి పూజ, గోపూజ నిర్వహించినట్లు తెలిపారు. దేవస్థానం పునఃనిర్మాణం సిజిఎఫ్ రూ.1.25 కోట్ల నిధులతో చేపడుతున్నట్లు తెలిపారు. ఆలయ పునఃనిర్మాణంలో భాగంగా మూలవిరాట్ ఆదివారం ఒక్కరోజే ఉంటుందని తెలిపారు. ప్రజలు స్వామి వారిని దర్శించుకోవాలని పిలుపునిచ్చారు. ప్రతిదినం కళశాలకు పూజలు చేయనున్నట్లు తెలిపారు. ఆదివారం ఉదయం వివిధ పూజా కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ప్రజలు, భక్తులు పాల్గొనాలని కోరారు.

# పలు అభివృద్ధి పనులను పర్యవేక్షించిన మంత్రి బీసీ

**బనగానపల్లి మేజర్ న్యూస్:** బనగానపల్లె పట్టణంలోని పాత బస్టాండ్ వీధిలో డ్రైనేజీ నిర్మాణ పనులను పరిశీలించిన రాష్ట్ర రోడ్లు మరియు భవనాలు, పెట్టుబడులు, మౌలిక సదుపాయాల శాఖ మంత్రి బీసీ జనార్దన్ రెడ్డి.డ్రైనేజ్ నిర్మాణ పనులను త్వరితగతిన పూర్తి చేయాలని అధికారులను ఆదేశించిన మంత్రిఈ సందర్భంగా డ్రైనేజీ నిర్మాణంలో అధికారులకు పలు సూచనలు, సలహాలు చేసిన మంత్రిలిలి లిబనగానపల్లి పట్టణంలో ముస్లిం సోదరుల కోసం చేపట్టిన షాది ఖానా భవన నిర్మాణ పనులను పరిశీలించిన మంత్రి..షాది ఖానా భవనం నిర్మాణ పనులను వేగవంతంగా పూర్తి చేయాలని అధికారులను ఆదేశించిన మంత్రి

